నమస్తే తెలంగాణ

రంగారెడ్డి

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 14°

ఆదివారం 7, జనవరి 2018 ntnews.com ntrangareddy.com పేజీలు : 16



సమీక్షలో మాట్లాడుతున్న మాయా చింతమన్, వేదికపై కలెక్టర్ రఘునందన్‌రావు, సీపీ సందీప్ శాండిల్య

లైంగిక దాడి బాధితులకు సత్వర న్యాయం అందించాలి

- ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో తండాల్లో మౌలిక సదుపాయాలు
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయా చింతమన్ ఇవంతె ఆదేశం
- లైంగిక దాడి కేసులు, గిరిజన పథకాల అమలుతీరుపై జిల్లా అధికారులతో సమీక్ష

› 16లో...




చందానగర్‌లో నిర్వహించిన మన నగరం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్. పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు

మనం.. మన నగరం

- 'నేనెందుకు చేయాలి' అనే ధోరణి విడనాడాలి
- అందరూ సహకరిస్తే అద్భుతాలు చేయొచ్చు : మంత్రి కేటీఆర్
- స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి
- అక్కడికక్కడే పరిష్కారానికి సూచనలు
- సామాజిక సేవకులకు సన్మానం

సెంటర్ స్ప్రెడ్‌లో..

ఏ కార్యక్రమం విజయవంతం కావాలన్నా ప్రజల భాగస్వామ్యం తప్పనిసరని మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం చందానగర్‌లో నిర్వహించిన 'మన నగరం' కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ 'ఇది మన నగరం' అనే భావన ప్రతిఒక్కరిలో వస్తే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. పురపాలన అనే పదంలోనే ప్రజల భాగస్వామ్యం అనే అర్థం ఉందన్నారు. విశ్వనగరం అనే కలను సాకారం చేసుకోవాలంటే అధికారులు, నిధులతో మాత్రమే సాధ్యం కాదని.. దీనికి అందరి సహకారం అవసరమని అన్నారు. ఇంకుడు గుంతల ఏర్పాటు, తడి-పొడి చెత్తను విడదీయడం తదితర అంశాల్లో నిబంధనలు అమలుకు నోచుకోకపోవడం శోచనీయమన్నారు. సమస్యలు, అభివృద్ధిపై చర్చించుకునేందుకు 'మన నగరం' వేదికగా ఉపయోగపడుతుందన్నారు. నీటిని పొదుపు చేయకుంటే ఇబ్బందులు తప్పవని, దీనిపై ప్రజల్లో చైతన్యం రావాలని పిలుపునిచ్చారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందరూ చెప్పిన సమస్యలు విన్న మంత్రి కేటీఆర్ వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నవారిని, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న వారిని మంత్రి సన్మానించారు.

- సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

'ఇర్విన్'తో 7వేల ఎకరాలకు నీళ్లు

- ఇర్విన్ వద్ద అర టీఎంసీ సామర్థ్యంతో రిజర్వాయర్
- నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్
- నాలుగు గ్రామాల్లోని భూములు సాగులోకి..
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

మాడ్గుల : మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామ సమీపంలో అర టీఎంసీ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అధికార యంత్రాంగం ఏర్పాట్లు ప్రారంభించింది. నీటి పారుదల శాఖ అధికారులు నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించే పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు ఈ ప్రాంతానికి అందుతుందా అని ఎదురుచూసిన రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇప్పటికే కేఎల్ఐ ద్వారా నాగిళ్ల వరకు డీ-82 కాల్వల కోసం రూ.182 కోట్లను మంజూరు చేసి పనులను వేగవంతం చేయడంతో వచ్చే ఏడాది వరకు మాడ్గుల మండలానికి

› మిగతా 15లో...


రిజర్వాయర్ నిర్మించనున్న ఇర్విన్ కొత్తచెరువు ప్రదేశం

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

★ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
★ జిల్లెడ్‌చౌదరిగూడ మండలంలో
పలు అభివృద్ధి పనులకు భూమి పూజ


మాశమోనికుంటలో మిషన్ కాకతీయ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితరులు

కొందుర్గు: రాష్ట్రంలోని గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే టీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం జిల్లెడ్‌చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. మండలంలోని ఇంద్రానగర్ గ్రామంలోని మాశమోని కుంటలో రూ.16లక్షల50వేలతో మిషన్ కాకతీయ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.28లక్షలతో నిర్మించిన అదనపు గదులను ఆయన ప్రారంభించారు. గుర్రంపల్లి గ్రామంలో రూ.29లక్షలు, పద్మారంలో రూ.41లక్షలు, చౌదరిగూడలో రూ.73లక్షలతో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు సురక్షితమైన నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగానే ప్రతీ గ్రామంలో మిషన్ భగీరథ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల్లో నీటి మట్టం పెరుగుతున్నదన్నారు. గ్రామాలు పట్టణాలకు దీటుగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

క్రీడలతో స్నేహభావం పెంపు

క్రీడలతో స్నేహబంధం ఏర్పడుతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం కొందుర్గు మండలం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11వ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య


కొందుర్గులో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


గుర్రంపల్లిలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పది సంవత్సరాల నుంచి కొందుర్గులో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా చూడాలని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులే నేడు జాతీయ స్థాయిలో ఉన్నారన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, దేహ దారుఢ్యం పెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీపీ ఆవుల గాయత్రి, వైస్ ఎంపీపీ చంద్రబాబు, జడ్పీటీసీ బంగారు స్వరూప, మార్కెట్ కమిటీ చైర్మన్ యాదమ్మ, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శాంతకుమార్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాజేష్‌పటేల్, కోనేరు నర్సింగరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హఫీజ్ ఉన్నారు.

ఉన్నత విద్యను అభ్యసించాలి

★ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: ప్రతీ విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఎదుగాలని ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ ఆకాంక్షించారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు ఆర్యోగ, పరిశుభ్రత కిట్లను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం విద్యావ్యవస్థ బలోపేతం కోసం వేల కోట్ల నిధులను ఖర్చుచేస్తున్నదని చెప్పారు. అన్ని వర్గాల విద్యార్థులకు న్యాయం జరిగేలా విద్యా సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రత్యేక పాఠశాలలతోపాటు గురుకుల పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు మించి పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నాయని చెప్పారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పాటు వైద్య సిబ్బంది కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం విద్యా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నదనే విషయాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. అన్ని తరగతుల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ బుజ్జిబాబునాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాదమ్మ, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బాలమణి, ఎంఈఓ శంకర్‌రాథోడ్, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యప్రకాష్, కౌన్సిలర్లు యుగేందర్, ప్రతాప్‌రెడ్డి, నాయకులు పద్మారెడ్డి, ప్రవీణ్‌యాదవ్ ఉన్నారు.

'మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలి'


లింగంధనలో పూర్తయిన మరుగుదొడ్డి

కేశంపేట: లింగంధన గ్రామంలో నిర్మాణాలు పూర్తిచేసిన మరుగుదొడ్లకు బిల్లులు వెంటనే చెల్లించాలని నిర్మాణదారులు కోరుతున్నారు. గ్రామానికి 99 మరుగుదొడ్లు మంజూరు కాగా.. అందులో 95 మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేశారు. అందులో మొదటి విడతగా 15మందికి బిల్లులను చెల్లించారు. ఇంకా 80 మందికి బిల్లులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల ఒత్తిడితో అప్పులు చేసి మరుగుదొడ్లను నిర్మించుకుంటే నిర్మాణాలు పూర్తయి సంవత్సరం గడుస్తున్నా నేటికీ బిల్లులు రాలేదన్నారు. నిర్మాణాలు పూర్తైన మరుగుదొడ్లకు వెంటనే బిల్లులు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

బిల్లు ఇవ్వడంలేదు : సప్పిడి చెన్నయ్య, మరుగుదొడ్డి నిర్మాణదారుడు, లింగంధన

మరుగుదొడ్డి కట్టుకుని నెలలు గడిచినా ఇప్పటి వరకు బిల్లు రాలేదు. అప్పు చేసి మరీ కట్టాను. అధికారులు వెంటనే బిల్లు ఇప్పించాలి.

ఇబ్బందులు పడుతున్నా
– ఫాతిమాబేగం, నిర్మాణదారు, లింగంధన

అప్పు చేసి మరుగుదొడ్డి కట్టుకున్నారు. అప్పిచ్చినవారు ఒత్తిడి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు బిల్లు మంజూరు చేయాలి.


జాబ్ మేళాలో మాట్లాడుతున్న జిల్లా జాబ్స్ మేనేజర్ హమీద్

ఉద్యోగ శిక్షణకు 105 మంది ఎంపిక

షాద్‌నగర్‌టౌన్: ఉద్యోగ శిక్షణ కోసం పట్టణంలోని మహిళ సమాఖ్య కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఏ), సొసైటీ ట్రేనింగ్ ఫర్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్(స్టెప్) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 105మంది విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా జాబ్స్ మేనేజర్ హమీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకుల కోసం నిర్వహించే ఇలాంటి జాబ్‌మేళా కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హోటల్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్, ఇన్సూరెన్స్ బ్యాంకింగ్, జాన్సన్ లిఫ్ట్ వంటి వాటిపై జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఎంపికైన వారికి 3నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వడంతో ఉద్యోగావకాశం కల్పిస్తామన్నారు. జాబ్‌మేళాలో 145మంది విద్యార్థులు పాల్గొనగా అందులో హోటల్ మేనేజ్‌మెంట్‌కు 63మంది, కంప్యూటర్‌కు 22మంది, ఇన్స్యూరెన్స్ బ్యాంకింగ్‌కు 11మంది, జాన్సన్ లిఫ్ట్‌కు 9మంది మొత్తం 105మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. జాబ్‌మేళా కార్యక్రమంలో ఎంపికైన వారికి హోటల్ మేనేజ్‌మెంట్ శిక్షణ శంషాబాద్‌లో, కంప్యూటర్ శిక్షణ హైదరాబాద్ చిలుకూరులో, ఇన్సూరెన్స్ బ్యాంకింగ్ శిక్షణ హైదరాబాద్ ఉప్పల్‌లో, జాన్సన్ లిఫ్ట్ శిక్షణ హైదరాబాద్ బాలనగర్‌లో ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నగేష్, కంప్యూటర్ శిక్షణ సెంటర్ అధికారి శ్రీదేవి పాల్గొన్నారు.

50 శాతం రాయితీతో జింక్ సల్ఫేట్ పంపిణీ

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: రైతు సాగుచేసే భూమిలో జింక్ లోపాన్ని అధికమించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ 50 శాతం రాయితీతో జింక్ సల్ఫేట్‌ను రైతులకు పంపిణీ చేస్తున్నదని వ్యవసాయ శాఖ ఏడీ భిక్షపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి పంటలో భాగంగా వరి సాగుచేసే రైతులు కచ్చితంగా ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ వేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కొందుర్గు మండల వ్యవసాయ కార్యాలయంలో 62క్వింటాళ్లు, చౌదరిగూడలో 62, నందిగామలో43, తలకొండపల్లిలో63 క్వింటాళ్ల జింక్ సల్ఫేట్ అందుబాటులో ఉందన్నారు. కిలో జింక్ సల్ఫేట్‌కు రూ.40 చెల్లించి పొందాలని కోరారు.

రహదారులతోనే గ్రామాల అభివృద్ధి

★ ఎంపీటీసీ దేవేందర్‌యాదవ్
★ రూ.1.76కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ దేవేందర్‌యాదవ్

కొత్తూరు: గ్రామీణ ప్రాంతాలకు రహదారులు ఉన్నప్పుడే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని కొత్తూరు ఎంపీటీసీ బాతుక దేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూరులో శనివారం టీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి సర్పంచ్ జనిగె జగన్, ఎంపీటీసీ దేవేందర్ యాదవ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్తూరు పాత జాతీయ రహదారి నుంచి కుమ్మరిగూడ మీదుగా అక్కివాణిగూడ గ్రామం వరకు సుమారు 4.5కిలోమీటర్ల మేర మట్టి రహదారి కాస్తా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కృషితో బీటీగా మారనున్నట్లు వారు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి కావాల్సిన రూ.1.76కోట్లను సీఆర్ఆర్ నిధుల ద్వారా ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. కొన్నేండ్లుగా మండల ప్రజల ఆకాంక్ష నేడు తీరనున్నట్లు, మట్టి రోడ్డు కాస్తా బీటీగా మారడంతో కొత్తూరు, కుమ్మరిగూడ, ఫాతిమాపూరు, అక్కివాణిగూడ, మల్లాపూరు, తీగాపూరు, చేగూరు, గూడూరు, తాళ్లగూడ, గ్రామాలవారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పార్వతమ్మ, వార్డు సభ్యులు రాజు, వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్‌లు రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సాయిలు, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు రాజు, టీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు గణేష్‌యాదవ్, యాదవ సంఘం మండలాధ్యక్షుడు రవీందర్‌యాదవ్, నాయకులు రవినాయక్, జనార్దన్‌చారి, హన్మంత్‌రెడ్డి, హరీశ్‌బాబు, కార్తీక్‌రెడ్డి, జనార్దన్, పెంటయ్య, అల్విన్‌రెడ్డి ఉన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు


పశువుకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

కొత్తూరు: కొత్తూరు, నందిగామ మండలాల పరిధిలోని మల్లాపూరు, రెడ్డిపాలెం, ఈదులపల్లి, మోత్కులగూడ గ్రామాల్లో కొత్తూరు, నందిగామ, మేకగూడ పశువైద్యాధికారులు స్ఫూర్తి, సునీత, స్రవంతి ఆధ్వర్యంలో శనివారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ.. మాల్లాపూరు, రెడ్డిపాలెం గ్రామాల్లో 300 పశువులకు, ఈదులపల్లి, మోత్కులగూడ గ్రామాల్లో 176 పశువులకు టీకాలను వేసినట్లు తెలిపారు. పశువుల ఆరోగ్యంపట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది బాలరాజు, జ్యోతి, అన్నపూర్ణ, జంగయ్య, నర్సింహ, నరేందర్‌గౌడ్, కృష్ణ, రవి, శ్రీధర్ ఉన్నారు.

నర్సప్పగూడలో దివ్యాంగుల కమిటీ

కొత్తూరు: నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో దివ్యాంగుల గ్రామ కమిటీ సమావేశాన్ని శనివారం వీహెచ్‌పీఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన దివ్యాంగుల గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె.యూసుఫ్, కోశాధికారిగా ఇంద్రమ్మ, సభ్యులుగా ఆలమ్మ, రామకృష్ణ, వెంకటయ్య, కృష్ణయ్య, బాలరాజు, పర్వతాలును ఎన్నుకున్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కొందుర్గు: జిల్లెడ్‌చౌదరిగూడ మండలం గుంజల్‌పహాడ్ గ్రామంలో శనివారం విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. గ్రామానికి చెందిన బీస నర్సింహులు(38) తన ఇంట్లో ఉన్న విద్యుత్ బోర్డుకు ఉన్న విద్యుత్ వైర్లు సరిచేస్తుండగా విద్యుదాఘాతంతో స్పృహ కోల్పోయాడు. చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. గ్రామంలోగల ఇండ్లల్లో కొన్ని రోజుల నుంచి కరెంట్ షాక్ వస్తున్నదని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు తెలిపినా ఏమాత్రం స్పందించలేదని గ్రామస్తులు వాపోయారు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ లింగం తెలిపారు.


మృతిచెందిన నర్సింహులు

జాతీయ యువజన సదస్సుకు శ్రీశైలం



కొత్తూరు : భారత ప్రభుత్వ యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల 12 నుంచి 16 వరకు నిర్వహించనున్న జాతీయ యువజన సదస్సుకు నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌వైకె) నందిగామ మండల కన్వీనర్ దాసరి శ్రీశైలంయాదవ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఎన్‌వైకే ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి, సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, సంస్కృతి, సంప్రదాయాలు, దేశాభివృద్ధిలో యువకుల భాగస్వామ్యం వంటి అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ సదస్సుకు శ్రీశైలం ఎంపిక కావడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

సిరులు కురిపిస్తున్న చామంతి సాగు

- పెట్టుబడి తక్కువ.. రాబడి ఎక్కువ
- ఆసక్తి చూపుతున్న రైతులు



యాచారంలో సాగు చేసిన చామంతి చేను

వర్షాభావ పరిస్థితుల్లో వరి, మొక్కజొన్న పంటల సాగుకు రైతులు స్వస్తి చెప్పి కూరగాయలు, పూల సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వస్తుండడంతో చామంతి పూల సాగుపై దృష్టి సారిస్తున్నారు. ఒకప్పుడు పట్టణ సమీప ప్రాంతాల్లో సాగయ్యే పూల సాగు నేడు గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించింది.

- యాచారం

యాచారం మండలంలో ఈ ఏడాది సరిపడా వర్షాల్లేక పోవడంతో రైతులు తక్కువ నీరు అవసరమయ్యే కూరగాయలు, పూల సాగుపై దృష్టి సారించారు. సీజన్ల వారీగా డిమాండ్‌ను బట్టి పూల సాగును చేపట్టి లాభాలు గడిస్తున్నారు. రెండు నెలల క్రితం విస్తారంగా బంతి పూలు సాగు చేసిన రైతులు ప్రస్తుతం చామంతి, కనకాంబరాలు సాగు చేస్తున్నారు. సాగునీరు లేక కరువు కోరల్లో చిక్కుకున్న రైతులు.. తమకున్న కొద్దిపాటి నీటితో పూలసాగు చేపట్టి లాభాలు పొందుతున్నారు. ఇతర పంటల సాగుతో పోలిస్తే పూల సాగుకు శ్రమ సైతం తక్కువేనని చెప్పున్నారు. మండలంలోని తమ్మలోనిగూడ, తక్కళ్లపల్లి, మేడిపల్లి, చౌదర్‌పల్లి, కుర్మిద్ద, తాడిపర్తి, గడ్డమల్లాయగూడ గ్రామాల్లో రైతులు పూలసాగు చేపడుతున్నారు. ఈ క్రమంలో మొగుళ్లవంపు గ్రామానికి చెందిన రైతు రాఘవరెడ్డి తనకున్న అరెకరం భూమిలో పూల సాగు చేస్తూ మంచి లాభాలను పొందుతున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందుతూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

చామంతికి భలే గిరాకీ

ప్రస్తుతం మార్కెట్‌లో చామంతి పూలకు మంచి గిరాకీ ఉంది. అయ్యప్ప దీక్షలు కొనసాగుతుండడంతో నిత్య పూజలకు, మహాపడి పూజలకు పూలను ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీంతో చామంతి కిలో రూ.40నుంచి రూ.100 వరకు పలుకుతుండడంతో రైతులు మంచి ఆదాయం పొందుతున్నారు. మండల రైతులు పూలను స్థానికంగా పూజలకు అమ్ముకోవడంతోపాటు హైదరాబాద్ కొత్తపేట్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.

రుణ సౌకర్యం కల్పించాలి

కరువు కాటకాల్లోనూ పూల సాగు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. రుణ సౌకర్యం కల్పించి పూల సాగును ప్రోత్సహించాలి. పూల సాగుకు తక్కువ నీరు, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చు. **- రాఘవరెడ్డి, రైతు**

వ్యవసాయాధికారుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రఘునందన్‌రావు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : తెలంగాణ వ్యవసాయాధికారుల సంఘం జిల్లా శాఖ 2018 క్యాలెండర్, డైరీని కలెక్టర్ ఎం.రఘునందన్ రావు శనివారం విడుదల చేశారు. కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గీత, ఏడీఏ లీనా, వీరప్ప, వ్యవసాయాధికారుల సంఘం ప్రతినిధులు రవీంద్రనాథ్‌రెడ్డి, ఉదయ్‌కాంత్, రమేశ్, కాజల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ క్రికెట్ టోర్నమెంట్

రన్నరప్‌గా శ్లోక స్కూల్ విద్యార్థులు



విద్యార్థులు సాధించిన రన్నరప్ ట్రోఫీతో పాఠశాల యాజమాన్యం

హయత్‌నగర్ : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ క్రికెట్ టోర్నమెంట్ రన్నరప్ ట్రోఫీని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం రాగన్నగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. అండర్-14 విద్యార్థులకు జరిగిన టోర్నమెంట్‌లో శ్లోక విద్యార్థులు వరుసగా మెదక్, నల్లగొండ జిల్లాల జట్లపై విజయం సాధించి రన్నరప్‌గా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలను శనివారం పాఠశాలలో శ్లోక స్కూల్ యాజమాన్యం అభినందించింది. అనంతరం పాఠశాల చైర్మన్ బిట్ల శ్రీనివాస్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ చింతల సంగమేశ్వర గుప్తా మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు క్రీడారంగంలోనూ ప్రోత్సహిస్తున్నామని, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రొఫెసర్ జయశంకర్ క్రికెట్ టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్లు బిట్ల శైలజ, చింతల వీణ, ప్రిన్సిపాల్ ఎలిజబెత్, కోఆర్డినేటర్లు సత్యవతి, జ్యోతి, అరోర, దీపిక, హెచ్‌ఆర్ మేనేజర్ పూర్ణిమ, శైలజ, సౌమ్య, క్యాంపస్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.



For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

What are the merits of road transport?



K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL Sr. COMMERCE

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.
5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions	15000	By Land	10000
To Donations	50000	By Building	40000
To Legacies	10000	By Furniture	10000
To Entrance Fee	5000	By Sports material	5000
To Life membership fee	3000	By Sports expenditure	6000
To Sports income	17000	By General expenses and maintenance	4000
To Sundries	5000	By Balance c/d	28000
To Sale of old newspapers	500		
	105000		105000

Additional information:
1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses	1000	By Subscriptions	20000
	6000	(15000+5000)	25000
To Sports expenditure	4000	By Donations 50%	5000
To Ground expenses and maintenance	500	To Legacies 50%	1500
			2500
To Sports material depreciation	63500	To Life membership fee50%	17000
5000X10/100		To Entrance fee 50%	5000
To Surplus		By Sports income	500
		By Sundries	
	76500	By Sale of old newspapers	76500

- **What are the merits and demerits of road transport?**
This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions	4000	By Salaries	3000
To Entertainment receipts	2080	By Entertainment expenses	1600
To Sale of old furniture (Book value : 200)	120	By General expenses	600
To Donations	3000	By Investments	2000
		By Printing	1400
		By Furniture	600
		By Balance c/d	600
	9800		9800

Additional information:
1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500)	3500	By Subscriptions (4000+1000)	5000
To Entertainment expenses	1600	By Entertainment receipts	2080
To General expenses	600	By Deficit	160
To printing	1400		
To DEP on furniture (600X10/100)	60		
To loss of old furniture sold(200-120)	80		
	7240		7240

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్ఎన్ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్ఎన్ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీరెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రాంపాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానాలో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్టలక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధుకోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అర్షద్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు?
1) జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్య్ర వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

వాడివేడిగా హయత్‌నగర్ సర్వసభ్య సమావేశం

హయత్‌నగర్: ఎంపీపీ గుండ్లపల్లి హరితధన్‌రాజ్ గౌడ్ అధ్యక్షతన శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై వాడివేడిగా చర్చ జరిగింది. గత సమావేశాల్లో చర్చించిన అంశాలు పరిష్కారం కావడం లేదని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ప్రజా ప్రతినిధులు సభలో ఆరోపించారు.

అంశాలవారీగా చర్చించిన ప్రజా సమస్యలు

మిషన్ భగీరథలో భాగంగా గ్రామాల్లో తీసిన గుంతల్లో పశువులు పడి గాయపడుతున్నాయని అనాజ్‌పూర్ సర్పంచ్ యాదయ్య, ఎంపీటీసీ జక్క వెంకటేశ్ పేర్కొన్నారు. వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు కోసం గుంతలు తీయడంలో భాగంగా సీసీ రోడ్లను పగలగొట్టి నామమాత్రంగా పూడ్చుతున్నారని ఆయా గ్రామాల సర్పంచ్‌లు తెలిపారు. పగులగొడుతున్న సీసీ రోడ్లను తిరిగి సదరు కాంట్రాక్టర్లే పూడ్చుతారని, అంతర్గత పైప్‌లైన్ల ఏర్పాటుకు పాత పైప్‌లైన్లు బాగుంటే వాటినే వాడుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ విజయలక్ష్మి తెలిపారు.

గ్రామాల్లో సమస్యగా మారిన లూజ్ వైర్లు, ఇనుప స్తంభాల తొలగింపు, లోవోల్టేజీ సమస్యల పరిష్కారం కోసం నాలుగు సంవత్సరాలుగా విద్యుత్ అధికారులకు తెలుపుతున్నా స్పందించడం లేదని సభలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి విద్యుత్ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషిచేయాలని విద్యుత్ అధికారులకు ఎంపీపీ హరిత సూచించారు.

గ్రామాల్లో కొనసాగుతున్న బెల్టు షాపులను నివారించాలని వైస్‌ఎంపీపీ సానెం కృష్ణగౌడ్ ఎక్సైజ్ అధికారులకు సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ హరిత

తుర్కయాంజాల్‌లో మహిళా శక్తి భవన నిర్మాణానికి, అలాగే శ్మశానవాటిక అభివృద్ధికి నిధులు కేటాయించాలని సర్పంచ్ మంగమ్మ ఎంపీపీని కోరారు. పది రోజుల్లో నిధులు మంజూరు చేస్తూ ప్రొసిడింగ్ అందిస్తామని ఎంపీపీ హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి మండల నిధులు అందించాలని కోహెడ సర్పంచ్ సానెం అంజయ్య కోరగా మ్యాచింగ్ గ్రాంట్ నిధులు కోసం రూ.60 లక్షలు చెల్లిస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు సమకూరుతాయని అవి రాగానే గ్రామాలకు నిధులు అందిస్తామని ఎంపీపీ తెలిపారు.

మండల బడ్జెట్ నిధుల వివరాలు చెప్పకుండా ప్రతి సారీ సమావేశం నిర్వహిస్తున్నారని పలువురు నాయకులు సభలో ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ ఉంటేనే గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వాల్సి రావడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని సర్పంచ్‌లు సభలో వివరించారు. ఎస్టీ, ఎస్సీ నిధుల ఖర్చు వివరాలు తెలుపాలని ఎంపీటీసీ బూర మహేశ్ సభలో కోరారు. తొర్రూర్‌కు మండల నిధులు కేటాయించాలని సర్పంచ్ మేకం లక్ష్మి అన్నారు. ఇంకా గ్రామాల్లో భూ సర్వే కొనసాగుతున్నదని ఆన్‌లైన్ ప్రక్రియ ముగిసాక రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తామని తహసీల్దార్ విజయ తెలిపారు.

టాక్సీ ప్లేట్ వాహనదారుల రేషన్ కార్డులను పునరుద్ధరించాలని ప్రజా ప్రతినిధులు సభలో కోరగా.. ఫిబ్రవరి మొదటి వారంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే విచారించి డీఎస్ఓకు నివేదిస్తామని తహసీల్దార్ తెలిపారు. కొహెడ ఓఆర్ఆర్ నుంచి సంఘీ వరకు రోడ్డుకు ఇరు పక్కల ఉన్న చెట్లను అమ్ముకొని నరికిస్తున్న సంఘీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ నాయకులు కోరారు.

నాలుగో విడుత మిషన్ భగీరథలో భాగంగా మండలంలోని 12 చెరువులకు రూ.14 కోట్లు నిధులు మంజూరయ్యాయని ఏఈ సూర్య ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. మిషన్ కాకతీయలో భాగంగా తుర్కయాంజాల్ మాసాబ్ చెరువును అభివృద్ధిపరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

దుకాణాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి

- సీఐ చంద్రకుమార్

యాచారం: దుకాణాల్లో సీసీకెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సీఐ చంద్రకుమార్ సూచించారు. మండల పరిధిలోని మాల్‌లో వ్యాపారస్తులతో శనివారం ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాల్, యాచారం కేంద్రాల్లో వ్యాపారస్తులు తమ దుకాణాల్లో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీకెమెరాల ఏర్పాటుతో దుకాణాలకు రక్షణతోపాటు సిబ్బంది పనితీరును తెలియజేస్తుందన్నారు. దుకాణం లోపల, బయట సీసీకెమెరాలు ఏర్పాటు చేయడంతో బయట జరిగే అరాచకాలు, దోపిడీలు, దొంగతనాలు సైతం వెలుగులోకి వస్తాయన్నారు. రెండు నెలల్లోగా నాగార్జునసాగర్‌కు ఇరువైపులా ఉన్న ప్రతి దుకాణంలో సీసీకెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రైవేటు సంస్థలు, బ్యాంకులు, గోడౌన్లు లాంటి వాటిల్లోనూ సీసీకెమెరాలు పెట్టాలన్నారు. నేనుసైతం అనే కార్యక్రమం ద్వారా సీసీకెమెరాల ఏర్పాటు కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. రెండు నెలల్లోగా సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోని వ్యాపారస్తులపై చర్యలు తప్పవన్నారు. సీసీకెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్క వ్యాపారి సహకరించాలని ఆయన కోరారు.

దివ్యాంగులకు 3శాతం ఇండ్ల కేటాయింపు హర్షణీయం

యాచారం: దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాల్లో మూడు శాతం ఇండ్లు కేటాయించడం హర్షణీయమని వీహెచ్‌పీఎస్ మండల నాయకుడు మల్కాపురం శివశంకర్ అన్నారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి రాష్ట్ర ఐటీ శాఖమంత్రి కేటీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో 3శాతం కేటాయించడం సంతోషకరమన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ఐటీపార్కును ఏర్పాటు చేయడం మరువలేనిదన్నారు. దివ్యాంగులెదుర్కొంటున్న మరిన్ని సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలన్నారు.

ఆగపల్లి పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం


స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

మంచాల : మండల పరిధిలోని ఆగపల్లి పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయ వృత్తిపై అవగాహన పెంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఇందిర మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. స్వయం పాలనలో ప్రతిభచూపిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలిమ, పారిజాత, జయంతి, అనూరాధ, అటెండర్ జంగయ్య పాల్గొన్నారు.

నేడు మంగల్‌పల్లి-2 ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇబ్రహీంపట్నంరూరల్ : మండల పరిధిలోని మంగల్‌పల్లి-2ఫీడర్‌కు ఆదివారం విద్యుత్ సరఫరాను ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిలిపివేయనున్నట్లు ఏఈ కిష్టయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్‌లైన్ల మరమ్మతు కారణంగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని దీనికి గృహవినియోగదారులు, వ్యాపారస్తులు సహకరించాలని ఆయన కోరారు.

దశలవారీగా గ్రామాభివృద్ధికి కృషి : సర్పంచ్ రాధిక

హయతనగర్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మునగనూర్ గ్రామంలో శనివారం గ్రామసభ సర్పంచ్ నక్క రాధిక అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ద్వారకాసాయినగర్‌లో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాలని అదేవిధంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు సభలో కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ప్రజలు సహకరించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే గ్రామం స్వచ్ఛ గ్రామంగా మారుతుందన్నారు. పార్టీలకు అతీతంగా దశల వారీగా గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. ప్రజలందరి సహకారంతోనే గ్రామ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నక్క స్రవంతి, ఉపసర్పంచ్ నక్క సువర్ణ, వార్డు సభ్యులు రాంరెడ్డి, యశ్వంత్, దానయ్య, జంగమ్మ, లక్ష్మమ్మ, ప్రజలు పాల్గొన్నారు.


గ్రామసభలో ప్రజాసమస్యలపై చర్చిస్తున్న పాలకవర్గ సభ్యులు

గోమాతను ప్రతిఒక్కరూ పూజించాలి

- మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి గోమాత చిత్రాలను బహూకరించిన అయ్యప్పసేవాసమితి సభ్యులు

ఇబ్రహీంపట్నంరూరల్ : గోమాతను ప్రతి ఒక్కరూ పూజించేలా చూడాలని శబరిమలై అయ్యప్ప సేవాసమితి కర్ణంగూడ అధ్యక్షుడు యంపల్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని శనివారం నిజామాబాద్ జిల్లా బాన్సువాడలోని ఆయన నివాసంలో కలిసి గోమాత చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గోమాత విశిష్టతను తెలంగాణలోని పాఠ్యపుస్తకాలల్లో చేర్చేలా చూడాలని మంత్రిని కోరారు. అనంతరం మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి, ఎంపీ బీబీపటేల్‌కు గోమాత చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గోమాత విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సుధాకర్‌రెడ్డిని అభినందించడంతోపాటు ప్రభుత్వం నుంచి తమవంతు సహాయసహకారాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ వినయ్‌గురుస్వామి, ఇబ్రహీంపట్నం శంకర్‌గురుస్వామి, కోటాచారి, రవీందర్, శ్రీనివాస్‌నాయక్ ఉన్నారు.


మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ బీబీపటేల్‌కు గోమాత చిత్రపటాలను బహూకరిస్తున్న సుధాకర్‌రెడ్డి

'చేతి వృత్తులకు ప్రభుత్వం పెద్ద పీట'

బడంగ్‌పేట: చేతి వృత్తులకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని మీర్‌పేట నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గడియముల క్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21జరుగబోయే ఎంబీసీ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఎంబీసీ రాష్ట్ర కో-కన్వీనర్ శ్రీనివాస్, వజ్రోజ్ రవీంద్రచారిని, నగేశ్‌కుమారును కలవటం జరిగిందన్నారు. మీర్‌పేటలో ఉన్న నాయీ బ్రాహ్మణుల సమస్యలను వివరించడం జరిగిందన్నారు. ప్రతి మంగళి షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే చెప్పిందన్నారు. మీర్‌పేటలో నిర్వహించే నాయీబ్రాహ్మణ సభకు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

❖ **టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి** ❖ **హయత్‌నగర్‌లో కరపత్రం, క్యాలెండర్ ఆవిష్కరణ**

హయత్‌నగర్: టీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం హయత్‌నగర్‌లో ''ఇంటింటా కేసీఆర్-ఊరూరా టీఆర్ఎస్'' అనే కరపత్రంతోపాటు క్యాలెండర్‌ను ఆయన టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కంచర్ల మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. మిషన్ కాకతీయతో చెరువులకు పున:రుద్ధరణ చేపట్టగా.., మిషన్ భగీరథతో ప్రజల దాహార్తిని తీర్చనున్నారన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందిచేందుకు ప్రాజెక్టులను నిర్మిస్తుండడంతోపాటు ఎకరా సాగుకు రూ.4వేలు రైతుకు అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పేద బిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి, షాదీముభారక్‌తో రూ.75116 ఆర్థిక సాయం అందిస్తూ ఆడపడుచుల పెద్దన్నగా సీఎం మారారన్నారు. గర్భిణులకు ప్రభుత్వ సాయంగా రూ.13 వేలు అందించడమే కాకుండా కేసీఆర్ కిట్టును ఇస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు జక్క రాంరెడ్డి, గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, మూల కిరణ్‌గౌడ్, సందుల బాల్‌రాజ్‌గౌడ్, రాములు, శ్రీనివాస్, రంగ జంగమయ్యగౌడ్, గోవర్ధనం ప్రవీణ్‌చారి, నాగరాజు పాల్గొన్నారు.


హయత్‌నగర్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

చేవెళ్ల

ntnews.com ntrangareddy.com

శంకర్‌పల్లి సీఐగా శశాంక్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



శంకర్‌పల్లి రూరల్: శంకర్‌పల్లి సీఐగా కె.శశాంక్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన మాదాపూర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి పదోన్నతిపై శంకర్‌పల్లికి బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐ క్రాంతికుమార్ సీఐ పదోన్నతి పొంది నగరంలోని లక్డీకాపూల్‌లో ఇంటలిజెంట్‌కు వెళ్లారు. శంకర్‌పల్లి సీఐగా బాధ్యతలు స్వీకరించిన శశాంక్‌రెడ్డి శంకర్‌పల్లిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ శంకర్‌పల్లిలోని ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు చాలాబాగుందని తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో రాత్రిపూట గస్తీని పెంచడం జరుగుతుందనిన్నారు. ప్రజలు కూడా తమకు సహకరించాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనే అనుమానితులు కనిపించినా, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా తమకు సమాచారమందించాలని సూచించారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలుపరిచి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు.

సబ్సిడీపై లూసన్ గడ్డి విత్తనాలు

మొయినాబాద్: పశుగ్రాసం కొరత తీర్చేందుకు ప్రభుత్వం 75 శాతం సబ్సిడీపై అందిస్తున్న లూసన్ గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల పశువైద్యాధికారి బిజియాదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ఒక కేజీ లూసన్ గడ్డివిత్తనాలకు సబ్సిడీపోను రైతులు రూ.145 చెల్లించాల్సి ఉంటుందన్నారు. విత్తనాలు అవసరమున్న రైతులు వెంటనే మండల కేంద్రంలోని పశు వైద్యశాల కేంద్రంలో సంప్రదించాలన్నారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

★ చందనవెల్లి సర్పంచ్ అంతమ్మ



చందనవెల్లిలో పశువుకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

షాబాద్: ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చందనవెల్లి సర్పంచ్ అంతమ్మ అన్నారు. శనివారం షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులు పశువుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సబ్సిడీపై దవాఖానల్లో పశువులకందించే మందులు, దాణాను రైతులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నీరజ, వైద్య సిబ్బంది సంపత్, శ్రీను, సురేందర్, విజయ్ ఉన్నారు.

7న అంబేద్కర్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం

చేవెళ్ల, నమస్తే తెలంగాణ: ఈ నెల 7న చేవెళ్లలోని అంబేద్కర్ భవన్‌లో ఉదయం 11గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ తెలిపారు. శనివారం ఆయన చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ.. చేవెళ్ల శాసనసభ నియోజకవర్గం దళిత నాయకులు, రాజకీయ నాయకులు, మేధావులు, అంబేద్కర్ సంఘాలు,ఉద్యోగులు రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

లారీ, కారు ఢీకొని ఒకరు మృతి

ముగ్గురికి గాయాలు

షాద్‌నగర్‌రూరల్ : లారీ, కారు ఢీకొని ఒకరు మృతిచెందగా, ముగ్గురికి గాయాలైన సంఘటన మండలంలోని ఎలికట్ట గ్రామ శివారులో శనివారం జరిగింది. పరిగి నుంచి షాద్‌నగర్‌లోని మార్కెట్ యార్డులో మొక్కజొన్నలను విక్రయించడానికి బుగ్గయ్య(45) లారీలో వస్తుండగా.. ఇదే సమయంలో నంది గామ నుంచి యాదయ్య, ప్రమీల, రాకేష్ కారులో పరిగికి వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలికట్ట గ్రామ శివారులో గల దేవిశ్రీ ఐరన్ పరిశ్రమ ఎదురుగా లారీ, కారు ఢీకొనగా లారీలో ప్రయాణిస్తున్న బుగ్గయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో ప్రయాణిస్తున్న యాదయ్య, ప్రమీల, రాకేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో లారీ బోల్తాపడగా, కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. గాయపడిన రాకేష్ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించారు. ఈ ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.



బోల్తాపడ్డ లారీ



ధ్వంసమైన కారు

'కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి'

షాద్‌నగర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీజేపీ నాయకులు, కార్యకర్తలపై ఉందని తెలంగాణ విమోచన కమిటీ రాష్ట్ర చైర్మన్ ఎన్.శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సాయిరాజా ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన నియోజకవర్గ శక్తి కేంద్రాల ఇన్‌చార్జీల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వివేకానంద జయంతిని ప్రతీ గ్రామంలోని పోలింగ్ బూత్‌లో నిర్వహించాలని ఆయన కోరారు.

9న షాబాద్ మండలంలో మంత్రి మహేందర్‌రెడ్డి పర్యటన

షాబాద్: ఈ నెల 9న షాబాద్ మండలంలో రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి పర్యటన ఉంటుందని ఎంపీడీఓ పద్మావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 9న మంగళవారం ఉదయం 11 గంటలకు సర్దార్‌నగర్ మార్కెట్ యార్డు గ్రిడ్, షాబాద్‌లో కమ్యూనిటీ హాల్, కొమరబండ, ముద్దెంగూడలో సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనం, ప్రహరీ, మల్లారెడ్డిగూడ, సీతారాంపూర్ గ్రామాల్లో సీసీ రోడ్లు, తాళ్లపల్లి రేగడిదోస్వాడ, మక్తగూడ గ్రామాల వరకు జడ్పీ బీటీ రోడ్డు, తిమ్మారెడ్డిగూడలో సీసీ రోడ్డు, ఏట్ల ఎర్రవల్లిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, అంగన్‌వాడీ భవనం, తాగునీటి ట్యాంకులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2:30 గంటలకు పోతుగల్‌లో ప్రజలతో సభ ఉంటుందని చెప్పారు. మంత్రితోపాటు ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరవుతున్నారన్నారు. అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఎంపీడీఓ సూచించారు.

నేడు మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు

మొయినాబాద్: మండల పరిధిలోని చిలుకూరు సురకంట భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా జరుగనున్నాయి. ఆలయ కమిటీ, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ధ్వజారోహణం, భ్రమరాంబ మల్లికార్జున స్వామివారికి అభిషేకం, 10 గంటలకు ఎల్లమ్మదేవి లగ్గం, మధ్యాహ్నం2 గంటలకు ఎల్లమ్మ బోనాలు, 2.15 గంటలకు భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల కల్యాణోత్సవం, సాయంత్రం 4 గంటలకు స్వామివారి బోనాలు, 5 గంటలకు శివసత్తులు అగ్నిగుండాలు తొక్కుట, 5.30 గంటలకు ఒగ్గువారు ఉక్కుగొలుసు తెంపుట, రాత్రి 8 గంటలకు ఒగ్గు కథ కార్యక్రమాలు ఉంటాయి. సోమవారం ఉదయం 9 గంటలకు సదరు పటం తొక్కుట, మధ్యాహ్నం 12 గంటలకు నల్లపోచమ్మ బోనాల ఊరేగింపు నిర్వహిస్తారు.

దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తాం

★ నాగరకుంట సర్పంచ్ శివకుమార్



నాగరకుంటలో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందిస్తున్న సర్పంచ్ శివకుమార్

షాబాద్: గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని నాగరకుంట సర్పంచ్ బర్క శివకుమార్ అన్నారు. శనివారం నాగరకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో కలిసి గ్రామ సభ నిర్వహించారు. అనంతరం గ్రామ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు తమ ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని కొరారు. గ్రామంలో మురుగుకాల్వలు, వీధిదీపాలు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తున్నామన్నారు. ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకుని సంపూర్ణ పారిశుధ్య నివారణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి, కిసాన్ రైతు సంఘం మండలాధ్యక్షుడు గజేందర్‌గౌడ్, వార్డు సభ్యులు రాములు, మల్లయ్య, నర్సింహులు, కృష్ణ ఉన్నారు.

రేషన్ సరుకులు సకాలంలో పంపిణీ చేయాలి

★ సివిల్ సప్లయ్ అధికారి నాగలక్ష్మి



రేషన్ డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న సివిల్ సప్లయ్ అధికారి నాగలక్ష్మి

షాబాద్: గ్రామాల్లో లబ్ధిదారులకు ప్రతీ నెల సకాలంలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని చేవెళ్ల డివిజన్ సిపిల్ సప్లయ్ అధికారి నాగలక్ష్మి అన్నారు. శనివారం షాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్‌తో కలిసి రేషన్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... డీలర్లు ప్రతి నెలా గడువులోగా డీడీలు చెల్లించి సరుకులు తీసుకోవాలని సూచించారు. కొంతమంది డీలర్లు సకాలంలో డీడీలు కట్టకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. స్టాకు వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. సమావేశంలో రేషన్ డీలర్లు మల్లేష్, నగేష్, కృష్ణయ్య, అంజయ్య ఉన్నారు.



సర్దార్‌నగర్ వద్ద రహదారిపై ఆందోళన చేస్తున్న విద్యార్థులు

సమయానికి బస్సులు నడుపాలని విద్యార్థుల ఆందోళన

షాబాద్: సమయానికి బస్సులు నడుపాలని శనివారం ఉదయం సర్దార్‌నగర్ వద్ద ముంబయి-బెంగళూరు లింకు జాతీయ రహదారిపై వివిధ గ్రామాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు గంటపాటు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం అదనపు బస్సులు వేసినా అధికారుల నిర్లక్ష్యం కారణంగా బస్సులు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. దీంతో కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. డీఎం వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదన్నారు. విషయం తెలుసుకున్న షాబాద్ ఎస్‌ఐ మాసుల రవికుమార్ అక్కడికి చేరుకుని విద్యార్థులను సముదాయించారు. షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తయ్యతో ఫోన్లో మాట్లాడారు. ఇక నుంచి బస్సులు సమయానికి వచ్చేలా చర్యలు తీసుకుంటామని డీఎం ఫోన్లో తెలుపడంతో విద్యార్థులు శాంతించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

ఫరాహ్ ఇంజినీరింగ్ కళాశాలలో పతంగి పోటీలు



విజేతలకు బహుమతులు అందిస్తున్న కళాశాల ప్రతినిధులు

చేవెళ్ల, నమస్తే తెలంగాణ: చేవెళ్లలోని ఫరాహ్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్, కాంపిటీషన్‌లో మండలస్థాయి వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం చేవెళ్లలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు కూడా పాల్గొన్నారు. ఆదర్శ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు తరుణ్, కల్యాణ్ మొదటి బహుమతిని గెలుచుకున్నారు. బహుమతితోపాటు రూ.2వేల నగదును ఫరాహ్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం అందజేసింది. గెలుపొందిన విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టేనావతి, అధ్యాపక బృందం అభినందించింది.

మతిస్థిమితంలేని వ్యక్తిని అప్పగింత



మతిస్థిమితం లేని వ్యక్తిని తండ్రికి అప్పగిస్తున్న సీఐ శశాంక్‌రెడ్డి

శంకర్‌పల్లి రూరల్: మతిస్థిమితం లేని వ్యక్తిని పోలీసులు శనివారం వారి తల్లిదండ్రులకు అప్పగించారు. శంకర్‌పల్లి సీఐ శశాంక్‌రెడ్డి కథనం ప్రకారం... మండలంలోని మోకిల గ్రామంలో ఓ వ్యక్తి మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడనే గ్రామస్తుల సమాచారం మేరకు శుక్రవారం రాత్రి పోలీసులు ఆ వ్యక్తిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారు. ఆ వ్యక్తిని కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, బాణాపూర్ గ్రామానికి చెందిన సాన బీమేస్‌గా గుర్తించడం జరిగిందని తెలిపారు. భీమేష్‌కు మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో మూడు రోజులుగా శంకర్‌పల్లి పరిసరాల్లో తిరుగుతున్నాడన్నారు. శుక్రవారం రాత్రి శంకర్‌పల్లి బాలుర వసతి గృహంలో బస చేయించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు భీమేష్ తల్లిదండ్రులకు సమాచారం అందించగా శనివారం ఉదయం వచ్చారు. వారిని విచారించి భీమేష్‌ను తండ్రి గడిలింగప్పకు అప్పగించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మనం.. మన నగరం


మన నగరం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్

'విశ్వనగరం మన కల. దీన్ని సాకారం చేసుకునేందుకు ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. పురపాలన అనే పదంలోనే ప్రజల భాగస్వామ్యం అనే అర్థం గోచరిస్తోంది. ప్రజల సహకారం లేకుండా ఎన్ని కోట్లు ఖర్చుచేసినా ప్రయోజనం ఉండదు' అన్నారు మంత్రి కేటీఆర్. శనివారం చందానగర్‌లో నిర్వహించిన 'మన నగరం' కార్యక్రమంలో మంత్రి పుర ప్రముఖులతో ముచ్చటిస్తూ 'ఇది మన నగరం' అనే భావన ప్రతిఒక్కరిలో రావాలని పిలుపునిచ్చారు.


మననగరం కార్యక్రమంలో ప్రమాణం చేయిస్తున్న మంత్రి కేటీఆర్

అందరూ సహకరిస్తే అద్భుతాలు చేయొచ్చు
'మన నగరం'లో కేటీఆర్
స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి
అక్కడికక్కడే పరిష్కారానికి సూచనలు

'నేనెందుకు చేయాలి' అనే ధోరణి మారాలి

'మన నగరం' అనే భావన రావాలి : మంత్రి కేటీఆర్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : ఇంకుడు గుంతల ఏర్పాటు, ఎస్టీపీల నిర్మాణం, తడి-పొడి చెత్తను విడదీయం తదితర అంశాల్లో నిబంధనలు కూడా అమలుకు నోచుకోకపోవడంలేదని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. చెత్త వేసేందుకు డబ్బాలిస్తే వాటిని ఇతర అవసరాలకు వాడుతున్నారని, నాలాల్లో చెత్తవేస్తున్నారని చెప్పారు. వర్షాలతో రోడ్లపై చిన్న చెట్టుకొమ్మలు పడితే వాటిని పక్కకుపడేసేబదులు వాటి ఫోటోలుతీసి తనకు పోస్ట్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఏది చేసినా 'చల్తాహై' అనే ధోరణి, నేనెందుకు చేయాలి అనే భావన పూర్తిగా మారాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. బెంగుళూరులో ఓ వ్యక్తి వర్షపునీటిని సంరక్షించుకుంటూ పొదుపు చేయకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని పేర్కొంటూ దీనిపై ప్రజల్లో చైతన్యం రావాలని పిలుపునిచ్చారు. గ్రేటర్‌లో విలీనమైన శివారు మున్సిపాలిటీ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా విషయంలో గొప్ప విజయాన్ని నమోదుచేసినట్లు గుర్తుచేస్తూ, ఇక భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేస్తామన్నారు. వచ్చే సంవత్సరకాలంలో రూ. 3100కోట్లతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేస్తామన్నారు. కార్యక్రమానికి ముందు నగరాభివృద్ధికోసం చేపట్టిన కార్యక్రమాలు, ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఒక్క శేరిలింగంపల్లిలోనే రూ. 2500కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రజెంటేషన్‌లో పేర్కొన్నారు. రోడ్ల అభివృద్ధి, ఎస్ఆర్‌డీపీ, షీ టీమ్‌లు, మూసీ రివర్‌ఫ్రంట్ కార్యక్రమం, నిరంతర విద్యుత్ సరఫరా, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఎల్ఈడీ లైట్లు, చెరువుల సుందరీకరణ, నాలాల విస్తరణ, పచ్చదనం, పర్యాటక అభివృద్ధి, స్లమ్ ఫ్రీ సిటీ, వైట్ టాపింగ్, బ్లాక్ టాపింగ్ రోడ్లు తదితర అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ప్రజల భాగస్వామ్యంలో స్థానిక మూడు చెరువులను అభివృద్ధిచేసినట్లు పేర్కొన్నారు. ఎవరూ డిమాండ్ చేయనివి, ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టని అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం మంత్రి కేటీఆర్ ఆలస్యంగా రావడంతో గంట ఆలస్యంగా ప్రారంభమైంది.



...పటితోనే జీవనం కొనసాగిస్తున్నట్లు, నీటి సరఫరా విభాగం నుంచి అతను నల్లా కనెక్షన్ కూడా తీసుకోలేదని పేర్కొన్నారు. అలాగే, గతంలో విదేశాలకు వెళ్తున్న సందర్భంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదని తన కూతురికి చెప్పగా ఇప్పటికీ ఆమె ఆ అలవాటును కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొంటూ ప్రజల భాగస్వామ్యం లేకుండా ఇవి సాధ్యంకావని స్పష్టం చేశారు. కేవలం నియమ, నిబంధనలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నిధులతోనే అన్నీ అయిపోవని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో అద్భుతాలు సృష్టించవచ్చని పేర్కొన్నారు. అందరూ కలిసి సమస్యలు, అభివృద్ధిపై చర్చించుకునేంకు ఇదో వేదికగా ఉపయోగపడుతుందని, అందుకే మన నగరం కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. నీటిని



చందానగర్, నమస్తే తెలంగాణ :

మియాపూర్ జేపీఎన్‌నగర్ విశ్వనాథ్ గార్డెన్స్‌లో జరిగిన మన నగరం కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. చందానగర్ సర్కిల్‌లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో చందానగర్, మియాపూర్, మాదాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్‌లకు సంబంధించిన వివిధ కాలనీల ప్రతినిధులు అనేక సమస్యలను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రతి సమస్యను ఓపికగా విన్న మంత్రి కేటీఆర్ సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నవారిని, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న వారిని మంత్రి కేటీఆర్ స్వయంగా సన్మానించి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు.

తహసీల్దార్‌పై మంత్రి ఆగ్రహం

శిల్పా ఎన్‌క్లేవ్ వాసులు స్థానిక బ్రిడ్జీ సమస్యను, నాలా ఆక్రమణను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రైవేట్ వ్యక్తులు నాలాను విస్తరించకుండా, పూడిక తీయకుండా అడ్డుపడుతున్నారని, అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి స్పందించి శేరిలింగంపల్లి తహసీల్దార్ తిరుపతి రావు వివరణ కోరగా నాలా గురించి తనకు తెలియదని సమాధానం ఇచ్చారు. అదే సమయంలో నాలా గురించి స్థానిక ఏఈ రాజ్యలక్ష్మి వివరణ ఇచ్చే ప్రయత్నం చేయగా కేటీఆర్ తహసీల్దార్‌పై మండిపడ్డారు. ఓ జీహెచ్ఎంసీ అసిస్టెంట్ ఇంజినీర్‌కు ఉన్న అవగాహన తమ పరిధిలో ఉన్న నాలాలపై తహసీల్దార్‌కు లేకపోవడం ఎంత వరకు సమంజసమని అన్నారు. 24 గంటల్లో నాలా విషయాన్ని పూర్తిగా అధ్యయనం చేసి సమస్యను పరిష్కరించాలని, అవసరమైతే ప్రైవేట్ వ్యక్తులకు నష్టపరిహారం చెల్లించైనా నాలాను పునరుద్ధరించాల్సిందేనని తహసీల్దార్ తిరుపతిరావు, ఇరిగేషన్ ఎస్ఈ శేఖర్‌రెడ్డిలకు కేటీఆర్ ఆదేశించారు.


కారుణ్యమూర్తులకు వీధికుక్కలను దత్తత ఇస్తున్న మంత్రి కేటీఆర్

సమస్యలు.. పరిష్కారానికి ఆదేశాలు

- మదినగూడ సెయింట్ ఆన్స్ స్కూల్ మీదుగా వెనకాల ఉన్న ఆదర్శనగర్‌కు రహదారి లేక 4 కిలోమీటర్లు చుట్టుతిరిగి వెళ్లవలసి వస్తున్నదని ఆ కాలనీ వాసులు వాపోయారు. స్పందించిన మంత్రి కేటీఆర్ రహదారికి కోసం స్థల సేకరణ చేపట్టి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులకు సూచించారు.
- మయూరీనగర్ నుంచి మియాపూర్ మెట్రో స్టేషన్‌కు లింకు రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేయగా చీఫ్ సిటీ ప్లానర్, స్థానిక కార్పొరేటర్లు సమస్యపై అధ్యయనం చేసి పరిష్కార మార్గం చూపాలని సూచించారు.
- గుట్టల బేగంపేటలో రెండు ఎకరాల పార్కు స్థలం కబ్జాలకు గురవుతున్నదని, దానిని కాపాడి వెంటనే అభివృద్ధి చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా రాజేంద్రనగర్ ఆర్డీవోను ఆ సమస్యను పరిష్కరించాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు.
- అయ్యప్ప సొసైటీలో అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా సదరు స్థలం కోర్టు వివాదంలో ఉన్నదని అధికారులు తెలిపారు.
- మియాపూర్ లోటస్ స్కూల్ వెళ్లే మార్గంలో రహదారిని అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కోరగా జీహెచ్ఎంసీ అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.
- గోకుల్ ప్లాట్స్ వెంకట రమణ కాలనీలో మూడు పార్కులు కబ్జాకు గురయ్యాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేయగా వెంటనే ఆక్రమణలను తొలగించి పార్కులను పునరుద్ధరించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులకు సూచించారు.
- న్యూ హఫీజ్‌పేట్ సర్వే నెంబర్ 80లో ప్రభుత్వ పాఠశాల, హాస్పిటల్‌లతో పాటు అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానికులు కోరగా కోర్టు వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి హామీ ఇవ్వలేమని, న్యాయపరంగా సమస్య పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు.
- ఉషా ముళ్లపుడి నుంచి హఫీజ్‌పేట్ వరకు గోదావరి పైప్‌లైన్ కోసం రెండు మీటర్లమేర తవ్విన రహదారిని కేపీహెచ్‌బీ వరకు మాత్రమే పునరుద్ధరించి మిగిలింది వదిలేశారని, గుంతలమయమైన రహదారితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేయగా సమస్యను వెంటనే పరిష్కరించాలని జడ్సీ హరిచందనకు మంత్రి ఆదేశించారు.
- కొండాపూర్ జూబ్లీ గార్డెన్స్‌లో పార్కు స్థలం ఉన్నప్పటికి అభివృద్ధి చేయక వృథాగా ఉందని స్థానికులు పేర్కొనగా పార్కును అభివృద్ధి చేస్తామని, అయితే నిర్వహణ మాత్రం కాలనీ వాసులు చూసుకోవాలని మంత్రి సూచించారు.
- చందానగర్ పీజేఆర్ స్టేడియంను ఆనుకుని ఉన్న 2వేల గజాలకు పైగా స్థలానికి ప్రహరీ నిర్మాణం చేపట్టకపోవడంతో కబ్జా అయ్యే ప్రమాదముందని, వెంటనే ఆ స్థలాన్ని స్వాధీన పరుచుకోవాలని హుడా కాలనీ వాసులు కోరగా జోనల్ కమిషనర్ హరిచందనకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.
- మియాపూర్ అపర్ణ కౌంటీని ఆనుకుని ఉన్న కుంటలో మురుగు నీరు కలిసి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కాలనీ వాసులు పేర్కొనగా ఇప్పటికే పలు చెరువులను పునరుద్ధరిస్తున్న స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఆ బాధ్యతను అప్పగించారు.
- చందానగర్ గ్రామంలో దశాబ్దాల క్రితం వేసిన తాగునీటి పైప్‌లైన్‌తో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేయగా స్థానిక జల మండలి అధికారులతో చర్చించిన మంత్రి వెంటనే పైపుల పునరుద్ధరణ చేపడుతామని, మార్చిలోగా సమస్య పరిష్కారమవుతుందని హామీ ఇచ్చారు.
- ఖానామెట్ సర్వే నెంబర్ 41లో స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురవుతుందని, దాన్ని పరిరక్షించి అభివృద్ధి పరచాలని స్థానికులు కోరగా రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఆ విషయంపై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు.
- హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీలోని స్థలాలకు ఎల్ఆర్ఎస్‌లు కావడం లేవని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేయగా పరిష్కరించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు.
- మియాపూర్ డివిజన్ పరిధిలోని రెడ్డి ఎన్‌క్లేవ్, బీకే ఎన్‌క్లేవ్, మక్తా, జనప్రియ వెస్ట్‌సిటీ, సాయిజ్యోతి నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతిరోజు సాయంత్రం కెకెకల్ వాసనతో అవస్థలు పడుతున్నామని స్థానికులు గోడు వెళ్లబోసుకున్నారు. స్పందించిన మంత్రి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఆదేశించారు.
- శంకర్‌నగర్‌లో పార్కు స్థలం అభివృద్ధికి నిధులు మంజూరైనా కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని, పలువురు అభివృద్ధికి అడ్డుపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేయగా, పోలీసుల సహకారంతో సమస్యను పరిష్కరించాలని అధికారులతో పాటు స్థానిక కార్పొరేటర్‌కు సూచించారు.
- శంకర్‌నగర్ బ్రిడ్జీ విస్తరణకు నోచుకోవడం లేదని స్థానికులు పేర్కొనగా జోనల్ కమిషనర్‌ను మంత్రి వివరణ కోరారు. నిధులు మంజూరయ్యాయని, వెంటనే పనులను ప్రారంభిస్తామని జడ్సీ హరిచందన తెలిపారు.
- చందానగర్ శంకర్‌నగర్‌లోని పలు సర్వేనెంబర్‌లో ప్రభుత్వ స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయని, డబుల్ బెడ్‌రూం లాంటి ప్రభుత్వ పథకాలకు ఉపయోగించాలని స్థానికులు కోరగా, వెంటనే సర్వే నిర్వహించి స్థలాలను స్వాధీనపరుచుకోవాలని రెవెన్యూ అధికారులను కేటీఆర్ ఆదేశించారు.
- మియాపూర్ ప్రశాంత్‌నగర్ రహదారి దుస్థితితో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలుపగా వెంటనే సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని బల్దియా అధికారులకు మంత్రి కేటీఆర్ సూచించారు.
- పటేల్ చెరువు సుందరీకరణకు నోచుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేయగా దానిపై దృష్టి సారించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.
- మొండికుంట చెరువు ఎస్టీపీని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా జల మండలి ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు.
- ఇజ్జత్‌నగర్‌లో కమ్యూనిటి హాల్, స్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా వెంటనే సమస్యను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు మంత్రి కేటీఆర్ ఆదేశించారు.


ప్రజలు చెప్పిన సమస్యలు విని వాటి పరిష్కారానికి ఆదేశాలిస్తున్న మంత్రి కేటీఆర్

పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవకు పెద్దపీట


వెంకటయాదవ్, రజిత దంపతులను సన్మానిస్తున్న మంత్రి కేటీఆర్, మేయర్ బొంతు రామ్మోహన్

చందానగర్, నమస్తే తెలంగాణ : మన నగరం కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, పౌర సమాజ బాధ్యతలు, సామాజిక సేవల్లో నిమగ్నమైన వారిని మంత్రి కేటీఆర్ సన్మానించి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఆల్విన్ కాలనీకి చెందిన యూత్ హాస్టల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ చైర్మన్ సిద్ధనబోయిన వెంకట యాదవ్ తన ఇంటి కింద 1.20 లక్షల ట్యాంక్ ఏర్పాటుచేసుకుని వర్షపునీటిని అందులో భద్రపరిచి సంవత్సరమంతా వాడుతుండటం, సోలార్ విద్యుత్తునే వాడటం, వంటగదిలో వాడిన నీటిని చెట్లకు పంపించడం, చెత్తను జీహెచ్ఎంసీకి ఇవ్వకుండా కంపోస్టు ఎరువుగా మార్చి ఇంట్లోనే కూరగాయలను పండించుకోడానికి వాడుకోవటం, ప్లాస్టిక్ కవర్లకు బదులు స్టీల్ క్యాన్లు, బట్ట సంచులను ఉపయోగించడం లాంటి అంశాలు పాటిస్తూ పర్యావరణ పరిరక్షణ తోడ్పడుతున్న అంశాలను స్వయంగా తెలుసుకున్న మంత్రి కేటీఆర్ వెంకట యాదవ్, రజిత దంపతులను మననగరం వేదికపై ఘనంగా సన్మానించారు. వెంకట యాదవ్ దంపతులను అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పూర్తి మురికి కూపంగా మారిన గంగారం పెద్ద చెరువును పరిసర కాలనీల వాసులను ఏకతాటిపైకి తెచ్చి, గంగారం లేక్ రిస్టోరేషన్(గ్లేర్) ప్రాజెక్ట్ పేరుతో కేవలం 11 నెలల్లో పూర్తి స్థాయిలో పునరుద్ధరించిన కనెక్టెడ్ కమ్యూనిటీస్ వ్యవస్థాపకుడు కృష్ణ ఖాజాను మంత్రి కేటీఆర్ అభినందించి ఆత్మీయ సత్కారం చేశారు. అదేవిధంగా అనాథ పిల్లలను చేరదీసి సీసీఎం సంకల్ప్ ఫౌండేషన్ ద్వారా వారికి కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్న గుండ్ర రోజిని, స్వచ్ఛ హైదరాబాద్ విశిష్టతను, స్వచ్ఛ దూత్‌ల పనితీరుపై న్యూకాలనీ బస్తీ నాయకురాలు వరలక్ష్మిని, నిరుపేద చిన్నారులను చేరదీసి విద్యాబుద్ధులు నేర్పిస్తూ ప్రయోజకులుగా మారుస్తున్న పోతుకూచి సోమసుందరం ట్రస్టు వ్యవస్థాపకులు పోతుకూచి శ్రీనివాస్ లతో పాటు వివిధ కాలనీల్లో జీహెచ్ఎంసీ సిబ్బందికి సహకరిస్తూ కాలనీ పరిశుభ్రతకు కృషి చేస్తున్న వారిని మంత్రి కేటీఆర్ సన్మానించారు.


మన నగరం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీ రామారావు



మన నగరం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్

‘విశ్వనగరం మన కల. దీన్ని సాకారం చేసుకునేందుకు ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. పురపాలన అనే పదంలోనే ప్రజల భాగస్వామ్యం అనే అర్థం గోచరిస్తోంది. ప్రజల సహకారం లేకుండా ఎన్ని కోట్లు ఖర్చుచేసినా ప్రయోజనం ఉండదు’ అన్నారు మంత్రి కేటీఆర్. శనివారం చందానగర్‌లో నిర్వహించిన ‘మన నగరం’ కార్యక్రమంలో మంత్రి పుర ప్రముఖులతో ముచ్చటిస్తూ ‘ఇది మన నగరం’ అనే భావన ప్రతిఒక్కరిలో రావాలని పిలుపునిచ్చారు.



మననగరం కార్యక్రమంలో ప్రమాణం చేయిస్తున్న మంత్రి కేటీఆర్

అందరూ సహకరిస్తే అద్భుతాలు చేయొచ్చు
‘మన నగరం’లో కేటీఆర్
స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి
అక్కడికక్కడే పరిష్కారానికి సూచనలు

మనం.. మన నగరం

‘నేనెందుకు చేయాలి’ అనే ధోరణి మారాలి

‘మన నగరం’ అనే భావన రావాలి : మంత్రి కేటీఆర్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : ఇంకుడు గుంతల ఏర్పాటు, ఎస్టీపీల నిర్మాణం, తడి-పొడి చెత్తను విడదీయం తదితర అంశాల్లో నిబంధనలు కూడా అమలుకు నోచుకోపోవడంలేదని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. చెత్త వేసేందుకు డబ్బాలిస్తే వాటిని ఇతర అవసరాలకు వాడుతున్నారని, నాలాల్లో చెత్తవేస్తున్నారని చెప్పారు. వర్షాలతో రోడ్డుపై చిన్న చెట్టుకొమ్మలు పడితే వాటిని పక్కకుపడేసేబదులు వాటి ఫోటోలుతీసి తనకు పోస్ట్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఏది చేసినా ‘చల్తాహై’ అనే ధోరణి, నేనెందుకు చేయాలి అనే భావన పూర్తిగా మారాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. బెంగుళూరులో ఓ వ్యక్తి వర్షపునీటిని సంరక్షించుకుంటూ వాటితోనే జీవనం కొనసాగిస్తున్నట్లు, నీటి సరఫరా విభాగం నుంచి అతను నల్లా కనెక్షన్ కూడా తీసుకోలేదని పేర్కొన్నారు. అలాగే, గతంలో విదేశాలకు వెళ్తున్న సందర్భంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదని తన కూతురికి చెప్పగా ఇప్పటికీ ఆమె ఆ అలవాటును కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొంటూ ప్రజల భాగస్వామ్యం లేకుండా ఇవి సాధ్యంకావని స్పష్టం చేశారు. కేవలం నియమ, నిబంధనలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నిధులతోనే అన్నీ అయిపోవని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో అద్భుతాలు సృష్టించవచ్చని పేర్కొన్నారు. అందరూ కలిసి సమస్యలు, అభివృద్ధిపై చర్చించుకునేంకు ఇదో వేదికగా ఉపయోగపడుతుందని, అందుకే మన నగరం కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. నీటిని పొదుపు చేయకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని పేర్కొంటూ దీనిపై ప్రజల్లో చైతన్యం రావాలని పిలుపునిచ్చారు. గ్రేటర్‌లో విలీనమైన శివారు మున్సిపాలిటీ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా విషయంలో గొప్ప విజయాన్ని నమోదుచేసినట్లు గుర్తుచేస్తూ, ఇక భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేస్తామన్నారు. వచ్చే సంవత్సరకాలంలో రూ. 3100కోట్లతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేస్తామన్నారు. కార్యక్రమానికి ముందు నగరాభివృద్ధికోసం చేపట్టిన కార్యక్రమాలు, ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఒక్క శేరిలింగంపల్లిలోనే రూ. 2500కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రజెంటేషన్‌లో పేర్కొన్నారు. రోడ్ల అభివృద్ధి, ఎస్ఆర్‌డీపీ, షీ టీమ్‌లు, మూసీ రివర్‌ఫ్రంట్ కార్యక్రమం, నిరంతర విద్యుత్ సరఫరా, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఎల్ఈడీ లైట్లు, చెరువుల సుందరీకరణ, నాలాల విస్తరణ, పచ్చదనం, పర్యాటక అభివృద్ధి, స్లమ్ ఫ్రీ సిటీ, వైట్ టాపింగ్, బ్లాక్ టాపింగ్ రోడ్లు తదితర అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ప్రజల భాగస్వామ్యంలో స్థానిక మూడు చెరువులను అభివృద్ధిచేసినట్లు పేర్కొన్నారు. ఎవరూ డిమాండ్ చేయనివి, ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టని అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం మంత్రి కేటీఆర్ ఆలస్యంగా రావడంతో గంట ఆలస్యంగా ప్రారంభమైంది.





చందానగర్, నమస్తే తెలంగాణ :

మియాపూర్ జేపీఎన్‌నగర్ విశ్వనాథ్ గార్డెన్స్‌లో జరిగిన మన నగరం కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. చందానగర్ సర్కిల్‌లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో చందానగర్, మియాపూర్, మాదాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్‌లకు సంబంధించిన వివిధ కాలనీల ప్రతినిధులు అనేక సమస్యలను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రతి సమస్యను ఓపికగా విన్న మంత్రి కేటీఆర్ సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నవారిని, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న వారిని మంత్రి కేటీఆర్ స్వయంగా సన్మానించి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు.

తహసీల్దార్‌పై మంత్రి ఆగ్రహం

శిల్పా ఎన్‌క్లేవ్ వాసులు స్థానిక బ్రిడ్జీ సమస్యను, నాలా ఆక్రమణను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రైవేట్ వ్యక్తులు నాలాను విస్తరించకుండా, పూడిక తీయకుండా అడ్డుపడుతున్నారని, అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి స్పందించి శేరిలింగంపల్లి తహసీల్దార్ తిరుపతి రావు వివరణ కోరగా నాలా గురించి తనకు తెలియదని సమాధానం ఇచ్చారు. అదే సమయంలో నాలా గురించి స్థానిక ఏఈ రాజ్యలక్ష్మి వివరణ ఇచ్చే ప్రయత్నం చేయగా కేటీఆర్ తహసీల్దార్‌పై మండిపడ్డారు. ఓ జీహెచ్ఎంసీ అసిస్టెంట్ ఇంజినీర్‌కు ఉన్న అవగాహన తమ పరిధిలో ఉన్న నాలాలపై తహసీల్దార్‌కు లేకపోవడం ఎంత వరకు సమంజసమని అన్నారు. 24 గంటల్లో నాలా విషయాన్ని పూర్తిగా అధ్యయనం చేసి సమస్యను పరిష్కరించాలని, అవసరమైతే ప్రైవేట్ వ్యక్తులకు నష్టపరిహారం చెల్లించైనా నాలాను పునరుద్ధరించాల్సిందేనని తహసీల్దార్ తిరుపతిరావు, ఇరిగేషన్ ఎస్ఈ శేఖర్‌రెడ్డిలకు కేటీఆర్ ఆదేశించారు.



కారుణ్యమూర్తులకు వీధికుక్కలను దత్తత ఇస్తున్న మంత్రి కేటీఆర్

సమస్యలు.. పరిష్కారానికి ఆదేశాలు



ప్రజలు చెప్పిన సమస్యలు విని వాటి పరిష్కారానికి ఆదేశాలిస్తున్న మంత్రి కేటీఆర్

- మదినగూడ సెయింట్ ఆన్స్ స్కూల్ మీదుగా వెనకాల ఉన్న ఆదర్శనగర్‌కు రహదారి లేక 4 కిలోమీటర్లు చుట్టుతిరిగి వెళ్లవలసి వస్తున్నదని ఆ కాలనీ వాసులు వాపోయారు. స్పందించిన మంత్రి కేటీఆర్ రహదారికి కోసం స్థల సేకరణ చేపట్టి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులకు సూచించారు.
- మయూరీనగర్ నుంచి మియాపూర్ మెట్రో స్టేషన్‌కు లింకు రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేయగా చీఫ్ సిటీ ప్లానర్, స్థానిక కార్పొరేటర్లు సమస్యపై అధ్యయనం చేసి పరిష్కార మార్గం చూపాలని సూచించారు.
- గుట్టల బేగంపేటలో రెండు ఎకరాల పార్కు స్థలం కబ్జాలకు గురవుతున్నదని, దానిని కాపాడి వెంటనే అభివృద్ధి చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా రాజేంద్రనగర్ ఆర్డీవోను ఆ సమస్యను పరిష్కరించాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు.
- అయ్యప్ప సొసైటీలో అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా సదరు స్థలం కోర్టు వివాదంలో ఉన్నదని అధికారులు తెలిపారు.
- మియాపూర్ లోటస్ స్కూల్ వెళ్లే మార్గంలో రహదారిని అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కోరగా జీహెచ్ఎంసీ అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.
- గోకుల్ ప్లాట్స్ వెంకట రమణ కాలనీలో మూడు పార్కులు కబ్జాకు గురయ్యాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేయగా వెంటనే ఆక్రమణలను తొలగించి పార్కులను పునరుద్ధరించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులకు సూచించారు.
- న్యూ హఫీజ్‌పేట్ సర్వే నెంబర్ 80లో ప్రభుత్వ పాఠశాల, హాస్పిటల్‌లతో పాటు అభివృద్ధి పనలు చేపట్టాలని స్థానికులు కోరగా కోర్టు వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి హామీ ఇవ్వలేమని, న్యాయపరంగా సమస్య పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు.
- ఉషా ముళ్లపుడి నుంచి హఫీజ్‌పేట్ వరకు గోదావరి పైప్‌లైన్ కోసం రెండు మీటర్లమేర తవ్విన రహదారిని కేపీహెచ్‌బీ వరకు మాత్రమే పునరుద్ధరించి మిగిలింది వదిలేశారని, గుంతలమయమైన రహదారితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేయగా సమస్యను వెంటనే పరిష్కరించాలని జడ్సీ హరిచందనకు మంత్రి ఆదేశించారు.
- కొండాపూర్ జూబ్లీ గార్డెన్స్‌లో పార్కు స్థలం ఉన్నప్పటికి అభివృద్ధి చేయక వృథాగా ఉందని స్థానికులు పేర్కొనగా పార్కును అభివృద్ధి చేస్తామని, అయితే నిర్వహణ మాత్రం కాలనీ వాసులు చూసుకోవాలని మంత్రి సూచించారు.
- చందానగర్ పీజేఆర్ స్టేడియంను ఆనుకుని ఉన్న 2వేల గజాలకు పైగా స్థలానికి ప్రహరీ నిర్మాణం చేపట్టకపోవడంతో కబ్జా అయ్యే ప్రమాదముందని, వెంటనే ఆ స్థలాన్ని స్వాధీన పరుచుకోవాలని హుడా కాలనీ వాసులు కోరగా జోనల్ కమిషనర్ హరిచందనకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.
- మియాపూర్ అపర్ణ కౌంటీని ఆనుకుని ఉన్న కుంటలో మురుగు నీరు కలిసి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కాలనీ వాసులు పేర్కొనగా ఇప్పటికే పలు చెరువులను పునరుద్ధరిస్తున్న స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఆ బాధ్యతను అప్పగించారు.
- చందానగర్ గ్రామంలో దశాబ్దాల క్రితం వేసిన తాగునీటి పైప్‌లైన్‌తో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేయగా స్థానిక జల మండలి అధికారులతో చర్చించిన మంత్రి వెంటనే పైపుల పునరుద్ధరణ చేపడుతామని, మార్చిలోగా సమస్య పరిష్కారమవుతుందని హామీ ఇచ్చారు.
- ఖానామెట్ సర్వే నెంబర్ 41లో స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురవుతుందని, దాన్ని పరిరక్షించి అభివృద్ధి పరచాలని స్థానికులు కోరగా రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఆ విషయంపై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు.
- హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీలోని స్థలాలకు ఎల్ఆర్ఎస్‌లు కావడం లేవని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేయగా పరిష్కరించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు.
- మియాపూర్ డివిజన్ పరిధిలోని రెడ్డి ఎన్‌క్లేవ్, బీకే ఎన్‌క్లేవ్, మక్తా, జనప్రియ వెస్ట్‌సిటీ, సాయిజ్యోతి నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతిరోజు సాయంత్రం కేకెకల్ వాసనతో అవస్థలు పడుతున్నామని స్థానికులు గోడు వెళ్లబోసుకున్నారు. స్పందించిన మంత్రి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఆదేశించారు.
- శంకర్‌నగర్‌లో పార్కు స్థలం అభివృద్ధికి నిధులు మంజూరైనా కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని, పలువురు అభివృద్ధికి అడ్డుపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేయగా, పోలీసుల సహకారంతో సమస్యను పరిష్కరించాలని అధికారులతో పాటు స్థానిక కార్పొరేటర్‌కు సూచించారు.
- శంకర్‌నగర్ బ్రిడ్జీ విస్తరణకు నోచుకోవడం లేదని స్థానికులు పేర్కొనగా జోనల్ కమిషనర్‌ను మంత్రి వివరణ కోరారు. నిధులు మంజూరయ్యాయని, వెంటనే పనులను ప్రారంభిస్తామని జడ్సీ హరిచందన తెలిపారు.
- చందానగర్ శంకర్‌నగర్‌లోని పలు సర్వేనెంబర్‌లో ప్రభుత్వ స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయని, డబుల్ బెడ్‌రూం లాంటి ప్రభుత్వ పథకాలకు ఉపయోగించాలని స్థానికులు కోరగా, వెంటనే సర్వే నిర్వహించి స్థలాలను స్వాధీనపరుచుకోవాలని రెవెన్యూ అధికారులను కేటీఆర్ ఆదేశించారు.
- మియాపూర్ ప్రశాంత్‌నగర్ రహదారి దుస్థితితో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలుపగా వెంటనే సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని బల్దియా అధికారులకు మంత్రి కేటీఆర్ సూచించారు.
- పటేల్ చెరువు సుందరీకరణకు నోచుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేయగా దానిపై దృష్టి సారించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.
- మొండికుంట చెరువు ఎస్‌టీపీని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా జల మండలి ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు.
- ఇజ్జత్‌నగర్‌లో కమ్యూనిటి హాల్, స్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా వెంటనే సమస్యను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు మంత్రి కేటీఆర్ ఆదేశించారు.



వెంకటయాదవ్, రజిత దంపతులను సన్మానిస్తున్న మంత్రి కేటీఆర్, మేయర్ బొంతు రామ్మోహన్

పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవకు పెద్దపీట

చందానగర్, నమస్తే తెలంగాణ : మన నగరం కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, పౌర సమాజ బాధ్యతలు, సామాజిక సేవల్లో నిమగ్నమైన వారిని మంత్రి కేటీఆర్ సన్మానించి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఆల్విన్ కాలనీకి చెందిన యూత్ హాస్టల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ చైర్మన్ సిద్ధనబోయిన వెంకట యాదవ్ తన ఇంటి కింద 1.20 లక్షల ట్యాంక్ ఏర్పాటుచేసుకుని వర్షపునీటిని అందులో భద్రపరిచి సంవత్సరమంతా వాడుతుండటం, సోలార్ విద్యుత్తునే వాడటం, వంటగదిలో వాడిన నీటిని చెట్లకు పంపించడం, చెత్తను జీహెచ్ఎంసీకి ఇవ్వకుండా కంపోస్టు ఎరువుగా మార్చి ఇంట్లోనే కూరగాయలను పండించుకోడానికి వాడుకోవటం, ప్లాస్టిక్ కవర్లకు బదులు స్టీల్ క్యాన్లు, బట్ట సంచులను ఉపయోగించడం లాంటి అంశాలు పాటిస్తూ పర్యావరణ పరిరక్షణ తోడ్పడుతున్న అంశాలను స్వయంగా తెలుసుకున్న మంత్రి కేటీఆర్ వెంకట యాదవ్, రజిత దంపతులను మననగరం వేదికపై ఘనంగా సన్మానించారు. వెంకట యాదవ్ దంపతులను అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పూర్తి మురికి కూపంగా మారిన గంగారం పెద్ద చెరువును పరిసర కాలనీల వాసులను ఏకతాటిపైకి తెచ్చి, గంగారం లేక్ రిస్టోరేషన్(గ్లేర్) ప్రాజెక్ట్ పేరుతో కేవలం 11 నెలల్లో పూర్తి స్థాయిలో పునరుద్ధరించిన కనెక్టెడ్ కమ్యూనిటీస్ వ్యవస్థాపకుడు కృష్ణ ఖాజాను మంత్రి కేటీఆర్ అభినందించి ఆత్మీయ సత్కారం చేశారు. అదేవిధంగా అనాథ పిల్లలను చేరదీసి సీసీఎం సంకల్ప్ ఫౌండేషన్ ద్వారా వారికి కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్న గుండ్ర రోజిని, స్వచ్ఛ హైదరాబాద్ విశిష్టతను, స్వచ్ఛ దూత్‌ల పనితీరుపై న్యూకాలనీ బస్తీ నాయకురాలు వరలక్ష్మిని, నిరుపేద చిన్నారులను చేరదీసి విద్యాబుద్ధులు నేర్పిస్తూ ప్రయోజకులుగా మారుస్తున్న పోతుకూచి సోమసుందరం ట్రస్టు వ్యవస్థాపకులు పోతుకూచి శ్రీనివాస్ లతో పాటు వివిధ కాలనీల్లో జీహెచ్ఎంసీ సిబ్బందికి సహకరిస్తూ కాలనీ పరిశుభ్రతకు కృషి చేస్తున్న వారిని మంత్రి కేటీఆర్ సన్మానించారు.



మన నగరం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీ రామారావు

ఆమనగల్లు

ntnews.com ntrangareddy.com

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి



కడ్తాల్: మక్తమాదారంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న జేడీఓ మల్లేశ్

కడ్తాల్: పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా రైతులు తప్పకుండా టీకాలు ఇప్పించాలని జేఈఓ మల్లేశ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మక్తమాదారం గ్రామంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఆవులు, బార్రెలకు టీకాలు ఇచ్చారు. గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 740 పశువులకు టీకాలు వేసినట్లు జేఈఓ తెలిపారు. అలాగే సోమవారం మైసిగండి గ్రామంలో గాలికుంటు నివారణ టీకాలు వేస్తామని, పాడి రైతులు అందరూ అందుబాటులో ఉండి పశువులకు టీకాలను వేయించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది అఫ్సర్, శ్రీశైలం, వాల్యా, భీక్యానాయక్, బురాన్, పాడి రైతులు పాల్గొన్నారు.

కొనసాగిన గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

తలకొండపల్లి: పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తగా పాడి రైతులు తప్పకుండా టీకాలు వేయించాలని డాక్టర్ అగ్నివేశ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చుక్కాపూర్‌లో పాడిపశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. 462 ఆవులకు, 19 బర్రెలకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గాలికుంటు నివారణ టీకాలు వేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల రైతులు, సిబ్బంది నర్సింహ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. నేడు చుక్కాపూర్‌తండాలో టీకాలు వేయనున్నట్లు చెప్పారు.



తలకొండపల్లి: చుక్కాపూర్‌లో పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ అగ్నివేశ్

మాడ్గుల: మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. అప్పారెడ్డిపల్లి, పెద్దమాడ్గుల గ్రామాల్లో 1370 మూగజీవాలకు టీకాలను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేసినట్లు డాక్టర్ శేఖర్ చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో టీకాలను వేస్తున్నందున పాడి పోషకులు తమ పశువులకు తప్పనిసరిగా మందులను వేయించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అప్పారెడ్డిపల్లి గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు డా.రాంరెడ్డి, రైతులు విజయవర్ధన్‌రెడ్డి, ఎల్లయ్య, మల్లయ్య, శంకరయ్య, యాదయ్యయాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

10న ముగ్గుల పోటీలు

తలకొండపల్లి: సంక్రాంతి పండుగ సందర్భంగా నమస్తే తెలంగాణ దిన పత్రిక, యువసేన యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 10న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో డివిజన్ స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు యూత్ అధ్యక్షుడు యాదగిరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోటీల్లో పాల్గొనేవారు ఎవరికి వారు తమ వెంట సామగ్రి తీసుకురావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9848183402ను సంప్రదించాలని కోరారు.

రామలింగారెడ్డి బదిలీ



ఎస్ఐ రామలింగారెడ్డిని సన్మానిస్తున్న సీఐ రవీంద్రప్రసాద్

ఆమనగల్లు,నమస్తేతెలంగాణ: ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రామలింగారెడ్డి శనివారం సీఐగా ఉద్యోగోన్నతి పొంది ఏసీబీగా బదిలీపై హైదరాబాద్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో రామలింగారెడ్డిని సీఐ రవీంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది సత్కరించారు. అనంతరం రామలింగారెడ్డి మాట్లాడుతూ.. తన విధి నిర్వహణలో సహకరించిన తోటి సిబ్బందికి, ఆమనగల్లు, కడ్తాల మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రెండేండ్లుగా ఆమనగల్లు పట్టణ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయడం తనకు ఆనందంగా ఉందన్నారు. ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జి ఎస్ఐగా ఆమనగల్లు రెండో ఎస్ఐ సురేశ్‌యాదవ్‌కు సీఐ అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు సుందరయ్య, సురేశ్ యాదవ్, ఏఎస్ఐ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా మల్లేశ్వర్ బాధ్యతల స్వీకరణ



ఎస్ఐ మల్లేశ్వర్

ఆమనగల్లు నూతన ఎస్ఐగా మల్లేశ్వర్ శనివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై ఆమనగల్లుకు వచ్చారు. ఈ సందర్భంగా సీఐ రవీంద్రప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని అనంతరం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలంతా తనకు సహకరించాలని కోరారు.

నేటి నుంచి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ

తలకొండపల్లి: మండల కేంద్రంలో తలకొండపల్లి క్రికెట్ టీం ఆధ్వర్యంలో నేటి నుంచి సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు వాజిద్, శ్రీకాంత్, శ్రీశైలం, శ్రీను శనివారం తెలిపారు. ఈ టోర్నీలో జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పాల్గొనే జట్లకు ఎంట్రీ ఫీజు రూ.300 ఉంటుందని తెలిపారు. వివరాలకు 99127 22467, 9603322874లను సంప్రదించాలని కోరారు.

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

- సర్పంచ్ వేణుగోపాల్



సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ వేణుగోపాల్

కడ్తాల్: గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కడ్తాల్ సర్పంచ్ వేణుగోపాల్ అన్నారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలో గ్రామపంచాయతీ నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాయకులతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల టీడీ నిధులు విడుదల చేయడంతో పట్టణంలో అభివృద్ధి పనులను ప్రారంభించామని తెలిపారు. పట్టణంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలను చేపడుతామని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్సీ కసిరెడ్డి సహకారంతో తండాల్లో త్వరలోనే సీసీ రోడ్లతోపాటు, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, వందోజీ పాల్గొన్నారు.

'రంగ సముద్రం చెరువు భూములను కాపాడాలి'

మాడ్గుల: మండలంలోని గిరికొత్తపల్లి గ్రామంలోని రంగ సముద్రం చెరువు భూములను కాపాడాలని ఆయకట్టుదారులు తహసీల్దార్ పాండుకు శనివారం వినతి పత్రం ఇచ్చారు. సర్వే నెం.33, 32లో ఉన్న చెరువు భూమిని కొందరు ఆక్రమించుకుంటున్నారని, సమగ్రంగా విచారణ జరిపి చెరువు భూమిని కాపాడాలని రైతులు విన్నవించారు. ఇరిగేషన్ అధికారులు తక్షణమే సర్వే చేయాలని, అక్రమాలకు ఎవరైన పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, టీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, నర్సింహ, ముస్తఫా, రైతులు ప్రభాకర్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.



తహసీల్దార్ పాండుకు వినతిపత్రం ఇస్తున్న గిరికొత్తపల్లి రైతులు

హక్కుల సాధనకు సంఘటితంగా పోరాడుదాం

- పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు నిరంజన్



సమావేశంలో మాట్లాడుతున్న నిరంజన్

ఆమనగల్లు,నమస్తేతెలంగాణ: పద్మశాలీ కులస్తుల హక్కుల సాధనకు సంఘటితంగా పోరాడుదామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉసికమూరి నిరంజన్ కోరారు. శనివారం ఆమనగల్లులోని మార్కండేయ ఆలయం ఆవరణలో మండల పద్మశాలీ సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా నిరంజన్ హాజరై మాట్లాడారు. పద్మశాలీలు అన్ని రంగాల్లో వెనుకబడి పోయారని ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల్లో తమ కులస్తులకు వాటా కేటాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వాల కంటే పద్మశాలీల కోసం కృషి చేస్తున్నదన్నారు. దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వం పంపిణీ చేసిన చీరలు నేసే అవకాశం తమకు అప్పగించినందుకు ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నేతకార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ కింద నిధులు కేటాయించి ఆదుకోవాలన్నారు. పద్మశాలీలు ఐక్యమత్యంగా ఉండి పోరాటం చేస్తేనే తమ హక్కులను సాధించుకోగలమని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు వెంకటేశ్, శ్రీనివాస్, శ్రీను, మాజీ సర్పంచ్ పెద్దయ్య, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శివలింగం, వార్డు సభ్యుడు శ్రీను, సంఘం నాయకులుకేశవులు, ఎంగలి రఘు, అప్పం శ్రీను, ఆనంద్, నిరంజన్, వెంకటేశ్, గుర్రం భద్రయ్య, రవి, శ్రీధర్, భాస్కర్, రామలింగయ్య, కృష్ణయ్య, దుర్గయ్య, సత్యనారాయణ, గిరి పాల్గొన్నారు.

సంఘం మండలాధ్యక్షుడిగా శ్రీను

పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడిగా అప్పం శ్రీను ఎన్నికయ్యారు. మార్కండేయ ఆలయం ఆవరణలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శిగా అవ్వారి శివలింగం, కోశాధికారిగా బావండ్ల శంకర్, యువజన సంఘం అధ్యక్షుడిగా మామిడి శెట్టి రవి, ప్రధాన కార్యదర్శిగా కోట అశోక్, కోశాధికారిగా బావండ్ల భాస్కర్‌తోపాటు పట్టణాధ్యక్షుడిగా మన్న ఆనంద్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా ఎంగలి యాదగిరి, కోశాధికారిగా బావండ్ల ఆంజనేయులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందిస్తున్న లియో క్లబ్ అధ్యక్షుడు రాజేందర్‌యాదవ్, నాయకులు

కడ్తాల్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని లియో క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు రాజేందర్‌యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు లియో క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్‌యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రీడలు కూడా ముఖ్యమేనని, క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు క్రీడాకారుల జీవిత చరిత్రలను చదువావాలని పేర్కొన్నారు. సేవ ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరూ సమాజ సేవలో పాల్గొనాలని ఆయన కోరారు. అలాగే క్లబ్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేశ్, నాయకులు రాజేందర్‌గౌడ్, రాజేశ్, మహేశ్, భగీరథ్, షఫీ, హెచ్ఎం యాదయ్య, ఉపాధ్యాయులు ధనుంజయ, గోవర్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఆటల పోటీలు


ఆమనగల్లు, నమస్తేతెలంగాణ: ఆమనగల్లు ప్రభుత్వ కళాశాల ఆవరణలో విద్యార్థులకు కళాశాల దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఆటల పోటీలు నిర్వహించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారంలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ విద్యార్థులను జట్లుగా విభజించి పోటీలు నిర్వహించామన్నారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు. గెలుపొందిన విద్యార్థులకు ఈ నెల 12న కళాశాల ఆవరణలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణయ్య, శ్రీనివాస్, వెంకటయ్య, జైపాల్, శ్రీదేవి, జ్యోతి, వెంకటలక్ష్మి, కరుణాకర్, మహేశ్ పాల్గొన్నారు.



ఆమనగల్లు ప్రభుత్వ కళాశాల ఆవరణలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

- PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
- INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
- INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
- PVR పివిఆర్ - బంజారాహిల్స్
- PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
- PVR పివిఆర్ - పంజాగుట్ట
- PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
- Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
- Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
- సినీప్లానెట్ - కొంపల్లి
- మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
- ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
- ASIAN రాధిక - కాప్రా
- ASIAN M CUBE - అత్తాపూర్
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- లక్ష్మీకళ -మూసాపేట్
- ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
- MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
- తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
- Cinetown సినీటౌన్ - మియాపూర్
- TIVOLI టివోలి - సికింద్రాబాద్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

- SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్
- శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
- SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్
- SVC సంగీత - ఆర్.సి.పురం
- SVC ఈశ్వర్ - అత్తాపూర్

- తారకరామ - కాచిగూడ
- పద్మావతి - కాచిగూడ
- రామకృష్ణ - అబిడ్స్
- మంజు - సికింద్రాబాద్
- అంజలి - సికింద్రాబాద్
- భ్రమరాంబ - కూకట్‌పల్లి
- మల్లిఖార్జున - కూకట్‌పల్లి
- శివపార్వతి - కూకట్‌పల్లి
- అర్జున్ - కూకట్‌పల్లి
- విశ్వనాథ్ - కూకట్‌పల్లి
- రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
- వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
- మెగా - దిల్‌సుఖ్‌నగర్
- కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
- శ్రీరాములు 70 - మూసాపేట్
- రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
- శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
- శారద - కాప్రా
- SVR'S శివశక్తి - కాప్రా
- భుజంగ - జీడిమెట్ల
- రంగ - జీడిమెట్ల

- శ్రీసాయిరాజ - ముషీరాబాద్
- గోకుల్ - ఎర్రగడ్డ
- నాగేంద్ర - కర్మన్‌ఘాట్
- శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
- ఇంద్ర - కర్మన్‌ఘాట్
- జ్యోతి - ఆర్.సి.పురం
- శ్రీలత - ఆర్.సి.పురం
- శ్రీదేవి - ఆర్.సి.పురం
- శ్రీకృష్ణ - ఉప్పల్
- శ్రీనివాస - ఉప్పల్
- రాజ్యలక్ష్మి - ఉప్పల్
- లక్ష్మీకళామందిర్ - అల్వాల్
- నర్తకి - అల్వాల్
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
- సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
- శ్రీరమణ 35 - అంబర్‌పేట్
- శ్రీరమణ 70 - అంబర్‌పేట్
- సుష్మ - వనస్థలిపురం
- సంపూర్ణ - వనస్థలిపురం
- విష్ణు - వనస్థలిపురం

- రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
- వైజయంతి - నాచారం
- సాయిరంగ - మియాపూర్
- అంబ - మెహదీపట్నం
- అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
- విజేత - బోరబండ
- సత్యం - అమీర్‌పేట్
- BR హైటెక్ - మాదాపూర్
- సూపర్ - బాలాపూర్
- ఆరాధన - తార్నాక
- విమల్ - బాలానగర్
- కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
- యాకుత్ మహల్ - యాకుత్‌పుర
- విజయలక్ష్మి - మహేశ్వరం
- SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
- రుక్మిణి - పటాన్‌చెరు
- వెంకట్రామ - కాచిగూడ
- శ్రీరామ - బహదూర్‌పుర

- గెలాక్సీ - టోలిచౌకి
- యాదగిరి - సంతోష్‌నగర్
- ప్రియా - మల్లేపల్లి
- శ్రీదేవి - చిలకలగూడ
- శ్రీప్రేమ - తుక్కుగూడ
- కృష్ణ సినిమా - నాగారం
- స్వప్న 70 - కాటేదాన్
- స్వప్న 35 - కాటేదాన్
- సంతోష్ - ఇబ్రహీంపట్నం
- జగదాంబ - ఘట్‌కేసర్
- జ్యోతి - ఐడిఎ బొల్లారం
- కృష్ణ సినిమా - అలియాబాద్
- సెలక్ట్ - మచ్చబొల్లారం
- వెంకటసాయి - కీసర
- లక్ష్మి - శంషాబాద్
- గణేష్ - శంషాబాద్
- వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM

PVR పివిఆర్ - పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM

Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM

Cinépolis సినీపోలిస్ - కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
Cinépolis సినీపోలిస్ - మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45

ASIAN రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా - కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహార్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర - మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస - దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర - సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ - మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ - తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్ - బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్ - బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ - మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

సంక్రాంతి శుభాకాంక్షలతో... ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి
Cinépolis సినీపోలిస్ - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్ - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR పివిఆర్ - పంజాగుట్ట

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN M CUBE - అత్తాపూర్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C - ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో

భక్తిశ్రద్ధలతో గంధోత్సవం

★ ఎలికట్టలో ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



గంధం ఎత్తుకున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామపంచాయతీ పరిధిలోని హజ్రత్ సయ్యద్ పీర్ గైబ్ సాహెబ్ 168 ఉర్సు ఉత్సవాల్లో భాగంగా శనివారం గంధోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి బాబాకు గంధాన్ని సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మతాలకు అతీతంగా దర్గాను అన్ని వర్గాల భక్తులు దర్శించుకోవడం సంతోషకరమని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ప్రతీయేట ఉర్సు ఉత్సవాలను చేస్తున్న దర్గా నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో హజ్రత్ అలీపాష, హఫీజ్‌పాష, సర్పంచ్ అరుంధతి, ఎంపీటీసీ కృష్ణవేణి, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ విశ్వం, నాయకులు వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, యాదయ్యయాదవ్ పాల్గొన్నారు.

'ఇర్విన్'తో 7వేల ఎకరాలకు నీళ్లు

(మొదటిపేజీ తరువాయి..)
సాగునీరు అందనుంది.

పెరుగనున్న భూగర్భ జలాలు

డిండి ఎత్తిపోతలకు పోయే కాల్వల వల్ల తమకేం లాభమని నిట్టూర్చిన భూములు కోల్పోయిన రైతులకు ఇర్విన్ రిజర్వాయర్ వరంలా మారనుంది. ఇర్విన్‌లో రిజర్వాయర్ వల్ల చిన్న కాల్వలతో నల్లచెరువు, ఇర్విన్, బ్రాహ్మణపల్లి, అన్నెబోయినపల్లి గ్రామాల్లోని సుమారు 7వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. దీంతోపాటు డిండి ఎత్తిపోతల కాల్వల వల్ల ఇర్విన్, బ్రాహ్మణపల్లి, అందుగుల, కుభ్యతండా, నర్సంపల్లి, ఆర్కపల్లి గ్రామాల్లో భూగర్భ జలాలు పెరుగనున్నాయి. అంతేకాకుండా నాగిళ్ల వరకు వేళ్లే కాల్వల ద్వారా అవురుపల్లి, నల్లవారిపల్లి, దొడ్లపహాడ్, అప్పారెడ్డిపల్లి, నాగిళ్ల, మాడ్గుల గ్రామాల్లో భూగర్భజలాలు పెరిగి బోర్లు, బావుల కింద సాగు విస్తీర్ణం పెరిగే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు.

మారనున్న కొత్త చెరువు రూపురేఖలు

ఇర్విన్ కొత్తచెరువు స్వరూపం పూర్తిగా మారనుంది. చెరువును 1200 ఎకరాల్లో అర టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించేందుకు అనుమతులు వచ్చినట్లు డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఇర్విన్ కొత్తచెరువు ప్రస్తుతం వంద ఎకరాల్లో ఉండగా, చెరువుకు ఆనుకొని మరో 300 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఇక్కడ రిజర్వాయర్ నిర్మించడం వల్ల 800 ఎకరాలు మాత్రమే భూసేకరణ చేయాల్సి ఉంటుంది. వెల్దండ మండలం ఎర్రపల్లి రిజర్వాయర్ నుంచి ఇర్విన్ కొత్త చెరువు రిజర్వాయర్‌కు నేరుగా నీళ్లు వస్తాయి. ఇక్కడ అర టీఎంసీ నిల్వ ఉంచి డిండి ఎత్తిపోతల కాల్వ ద్వారా కిష్టరాంపల్లి రిజర్వాయర్‌కు, ఇర్విన్, అందుగుల వాగు నుంచి నేరుగా గొట్టుముక్కల రిజర్వాయర్‌కు నీళ్లను వదులనున్నట్లు అధికారులు తెలిపారు. ఆర్కపల్లి వాగు వద్ద అక్విడెట్ నిర్మించి చిన్న కాల్వ ద్వారా ఆర్కపల్లి వాగు నుంచి చింతపల్లి చెరువును నింపనున్నట్లు సమాచారం. ఇర్విన్ రిజర్వాయర్‌లో 365 రోజులు నీళ్లు నిల్వ ఉండడం వల్ల మండలంలోని పలు గ్రామాల్లో భూగర్భజలాలు పెరుగనున్నాయి.



ముమ్మరంగా జరుగుతున్న డిండి ఎత్తిపోతల పథకం కాల్వల పనులు

కల్వకుర్తిని సస్యశ్యామలం చేయడమే లక్ష్యం



గత పాలకుల నిర్లక్ష్యంతో కల్వకుర్తి ప్రాంతంలో కరువు నెలకొనడంతో ప్రజలు వలసపోయారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా సాగు నీరిస్తామని గత పాలకులు 30 ఏండ్లుగా మోసం చేస్తూవచ్చారు. తెలంగాణ సిద్ధించాక ముఖ్యమంత్రి కేసీఆర్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు కృషి వల్ల కృష్ణా జలాలతో కల్వకుర్తి ప్రాంతంలో పలు చెరువులను నింపుతున్నారు. అదే స్ఫూర్తితో కల్వకుర్తి చివరి ఆయకట్టు నాగిళ్ల వరకు డీ-82 కాల్వల పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తా. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కాల్వలు, ఇర్విన్ కొత్త చెరువు రిజర్వాయర్, కల్వకుర్తి ఎత్తిపోతల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు మన పాలిట వరాలు. 123 జీఓ ద్వారా భూములు కోల్పోయిన వారందరికీ న్యాయం చేసే విధంగా కృషి చేస్తాం.

– ఎమ్మెల్సీ, కసిరెడ్డి నారాయణరెడ్డి

కాల్వలను చూసి చుట్టాలు ఆశ్చర్యపోతున్నారు..



క్రిస్మస్ పండుగకు ఆంధ్ర ప్రాంతం నుంచి బ్రాహ్మణపల్లికి వచ్చిన మా చుట్టాలు డిండి కాల్వల పనులను చూసి ఆశ్చర్యపోయారు. ఇక మీకు ఎవుసం పండుగేనని వారంటుంటే సంబరపడ్డాను. కాల్వ కింద రెండెకరాలు పోతున్నది. మంచి పరిహారం అందేలా కృషిచేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి రుణపడి ఉంటాం. రైతులు సంతోషంగా ఉండేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న పనులకు అందరూ చేయూతనివ్వాలి.

– బి.సుబ్బయ్య, రైతు, కొత్తబ్రాహ్మణపల్లి

వంద శాతం మరుగుదొడ్లు నిర్మించాలి

పనుల బాధ్యత ఎంపీడీఓలదే : కలెక్టర్ రఘునందన్‌రావు



ఎంపీడీఓల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రఘునందన్‌రావు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : స్వచ్ఛభారత్ మిషన్‌లో ఎంపిక చేసిన గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఎం.రఘునందన్‌రావు ఆదేశించారు. పనులు పూర్తయ్యేలా ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కలెక్టరేట్ కోర్టు హాల్‌లో ఎంపీడీఓలతో శనివారం నిర్వహించిన సమావేశంలో స్వచ్ఛభారత్ మిషన్, ఉపాధిహామీ పథకం, గుడుంబా తయారీదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి, సీడీపీ, ఎంపీ ల్యాడ్స్ పనులు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిక చేసిన గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసి స్వచ్ఛభారత్ మిషన్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. పూర్తయిన పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, మిగిలిన గ్రామాల పనులకు మంజూరు ఉత్తర్వులు పొందాలని సూచించారు. లక్ష్య సాధనలో వెనుకబడ్డ అధికారులపై సీసీఎల్‌ఏ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఉపాధిహామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు, చెక్‌డ్యామ్‌లు, కిచెన్ షెడ్డులు, పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన పనుల పురోగతిపై నివేదికను అందజేయాలని డీఆర్‌డీఏ ఏపీడీని ఆదేశించారు. గుడుంబా తయారీదారులందరికీ ప్రత్యామ్నాయ ఉపాధిని కల్పించి, యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు. 2013-14 నుంచి 2015-16 ఆర్థిక సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రుణాల యుటిలైజేషన్ సర్టిఫికెట్లను వెంటనే అందజేయాలని ఆదేశించారు. సబ్సిడీ గొర్రెలను లబ్ధిదారులు పెంచుకుంటున్నది.. లేనిది ఎంపీడీఓలు పరిశీలించి నివేదికివ్వాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు గడువు విధించారు. 2016 డిసెంబర్ 1 నుంచి 2017 డిసెంబర్ 31 వరకు మరణించిన వారి వివరాలను గ్రామ పంచాయతీల వారీగా ఈ నెల 12లోపు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ ఇన్‌చార్జి సీఈఓ రాజేశ్వర్‌రెడ్డి, సీపీఓ లలిత్‌కుమార్, డీపీఓ పద్మజారాణి, డీఆర్డీఏ ఏపీడీ ఉమారాణి, గృహ నిర్మాణ శాఖ అధికారి బలరాం, అధికారులు పాల్గొన్నారు.

నిన్న హరిహర.. నేడు తుల్జాభవాని

- మరో పత్తి పరిశ్రమలో అగ్ని ప్రమాదం
- రూ.కోటి ఆస్తి నష్టం వాటిల్లిందంటున్న యాజమాన్యం

కొత్తూరు : నందిగామ మండలంలోని హరిహర పత్తి పరిశ్రమలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదం మరిచిపోకముందే శనివారం మరో మిల్లులో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. నందిగామ పారిశ్రామిక ప్రాంతంలో గల తుల్జాభవాని జిన్నింగ్ మిల్లులో శనివారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఆస్తి నష్టం పెద్ద ఎత్తున జరిగినట్లు మిల్లు యజమానులు పేర్కొన్నారు. తుల్జాభవాని పరిశ్రమ యజమాని అంకిత్ తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే శనివారం ఉదయం పరిశ్రమలో కార్మికులు విధుల్లో నిమగ్నమై ఉండగా, కాటన్ ప్రెస్సింగ్ విభాగంలో యంత్రాలు నడిచే క్రమంలో నిప్పు రవ్వలు చిలికి కాటన్ బేల్స్‌పై పడ్డాయి. దీంతో ప్రెస్సింగ్ మిల్ నుంచి మంటలు ఒక్కసారిగా పరిశ్రమ అంతటికీ వ్యాపించాయి. గమనించిన కార్మికులు పరిశ్రమలో గల నీటి మోటార్ల సహాయంతో ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే పరిశ్రమ ఆవరణలో నిల్వ ఉంచిన పత్తికి మంటలు అంటుకున్నాయి. స్థానికుల సమాచారంతో షాద్‌నగర్, పరిగి, చేవెళ్ల నుంచి అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.కోటి రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని పరిశ్రమ యజమానులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, నందిగామ మండలంలోని అయ్యప్ప టెంపుల్ సమీపంలో గల హరిహర జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ మిల్లులో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. మరుసటి రోజే పరిశ్రమకు సమీపంలో గల మరో మిల్లులో అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడంతో స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



పత్తి మిల్లుల్లో మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఆర్థికంగా బాగుంటుంది. రావలసిన బకాయిలు వసూలవుతాయి. వివాదాల్లో కానీ, కోర్టు కేసుల్లో కానీ విజయం సాధిస్తారు. ఉద్యోగంలో అభివృద్ధి సాధిస్తారు. అలాగే స్నేహితుల నుంచి అనుకోని సాయం అందుతుంది. లోన్ కోసం లేదా ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ రోజు అనుకూల ఫలితం ఉంటుంది. ఆరోగ్య సమస్యలు తగ్గుముఖం పడతాయి.

వృషభం : మీరు ఇష్టపడిన వారికి మీ ప్రేమను వ్యక్తం చేయటానికి, స్నేహితులతో ఉన్న వివాదాలను తొలగించుకోవటానికి అనుకూల దినం. అలాగే మిత్రుల నుంచి సహాయం ఆశిస్తున్నవారికి వారు అనుకున్న సాయం అందుతుంది. మీ పిల్లలకు సంబంధించి ఉన్నత విద్యావకాశాలు మెరుగవుతాయి.

మిథునం : ఈ రోజు పని మీద ఎక్కువగా ధ్యాస ఉండదు. ఇంట్లో విశ్రాంతి తీసుకోవాలి, కుటుంబ సభ్యులతో గడపాలి అనే ఆలోచన అధికంగా ఉంటుంది. విద్యా సంబంధ వ్యవహారాలకు, భూ, గృహ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. భూమి లేదా వాహనం కొనుగోలు చేయదలచిన వారు ఈ రోజు తీసుకోవచ్చు.

కర్కాటకం : ఈ రోజు వ్యాపార వ్యవహారాలకు, ముఖ్యమైన ఒప్పందాలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణం చేసే అవకాసం ఉంది. అలాగే విదేశం నుంచి ఒక ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. కొత్త పరిచయాలు, స్నేహాలు ఏర్పడతాయి. మీ భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవడం మంచిది. ఉద్యోగంలో మార్పుకానీ, ట్రాన్స్ఫర్ కానీ ఉంటుంది.

సింహం : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పనులు అనుకున్న విధంగా కాకపోయే సరికి కొంత నిరాశకు లోనవుతారు. ఇతరులతో వ్యవహరించేప్పుడు కొంత జాగ్రత్త అవసరం. లేనిచో అవమానాల పాలవుతారు. ఇంటికి సంబంధించి ఏదైనా వస్తువు కొనడం కానీ, బాగు చేయించడం కానీ చేస్తారు.

కన్య : ఈ రోజు మీకు అనుకూలంగా ఉంటుంది. మానసికంగా ఉత్సాహంగా గడుపుతారు. మంచి ఆహారం తీసుకోవడం కానీ, నూతన వస్త్రాలు కొనుగోలు చేయడం కానీ చేస్తారు. కొన్ని విషయాల్లో అత్యుత్సాహానికి పోకుండా ఉండటం మంచిది. మీ జీవిత భాగస్వామి నుంచి అనుకోని సహాయం లభిస్తుంది.

తుల : కొంత బద్ధకంగా ఉంటుంది. చిన్న పనికి అయినా ఇతరులపై ఆధారపడటం కానీ, ఇతరుల సాయం తీసుకోవటం కానీ చేస్తారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఉద్యోగంలో అనుకోని సమస్య కారణంగా ఆందోళనకు గురవుతారు. అలాగే మిత్రులతో అభిప్రాయ భేదాలు ఏర్పడే అవకాశముంటుంది.

వృశ్చికం : ఈ రోజు ఆర్థిక లావాదేవీలకు, పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. గతంలో పెట్టిన పెట్టుబడులకు మంచిలా భాలు గడిస్తారు. మీ సంతానం కారణంగా ఆనందం పొందుతారు. స్నేహితులతో ఎక్కువ సమయం గడుపుతారు అలాగే కొత్త స్నేహాలు, పరిచయాలు ఏర్పడతాయి.

ధనుస్సు : ఈ రోజు మీరు చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్న పనులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో అనుకూల మార్పు ఉంటుంది. మీ పనికి గుర్తింపు లభిస్తుంది. మీ పై అధికారులనుంచి అనుకోని బహుమతి అందుకుంటారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. మీ సంతానం కారణంగా మీరు ఆనందం పొందుతారు.

మకరం : ఈ రోజు మీరు రోజువారీ కార్యక్రమాల నుంచి విశ్రాంతిని కోరుకుంటారు. ఒకే రకమైన జీవన విధానంలో కొంత మార్పు సాధించాలన్న ఆలోచన కలిగి ఉంటారు. అనుకోని ప్రయాణం కానీ, కొత్త వ్యక్తులను కలుసుకోవడం కానీ జరుగుతుంది. మానసికంగా ఏదో తెలియని అలజడిని, వెలితిని కలిగి ఉంటారు.

కుంభం : ఈ రోజు మానసికంగా కొంత అశాంతితో ఉంటారు. అనుకోని అవమానం కానీ, భయం కానీ ఎదురవుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవటానికి అనువైన రోజు కాదు. కుటుంబ సభ్యుల అనారోగ్యం కూడా మీ ఆందోళనకు కారణం అవొచ్చు. ఖర్చుల విషయంలో జాగ్రత్త అవసరం.

మీనం : ఈ రోజు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. మీ కుటుంబ సభ్యులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. వివాదాల్లో, పోటీల్లో విజయం సాధిస్తారు. కుటుంబ సభ్యులతో సంబంధ, బాంధవ్యాలు మెరుగవుతాయి. ఆరోగ్యం బాగుపడుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

లైంగిక దాడి బాధితులకు

సత్వర న్యాయం అందించాలి

- ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో తండాల్లో మౌలిక సదుపాయాలు
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయా చింతమన్ ఇవంతే
- లైంగికదాడి కేసులు, గిరిజన పథకాల అమలు తీరుపై సమీక్ష



సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : లైంగిక దాడి కేసుల్లో నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయా చింతమన్ ఇవంతే జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయంతోపాటు నష్టపరిహారాన్ని అందించాలని సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో శనివారం ఆమె సమావేశమయ్యారు. కలెక్టర్ ఎం.రఘునందన్‌రావు, సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్య పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లాలో లైంగిక కేసులపై సమీక్షించారు. గిరిజనుల కోసం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇవంతే మాట్లాడుతూ లైంగిక దాడి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దోషులకు శిక్ష పడేలా విచారణ పకడ్బందీగా జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు. భూ తగాదా కేసులను కూడా సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. గిరిజనుల అభివృద్ధికి ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరిజన తండాల్లో తాగు నీరు, రోడ్లు, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన గిరిజనులకు అందేలా చూడాలన్నారు. గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై తండావాసులకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగపర్చుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

గిరిజనుల అభివృద్ధికి కృషి : కలెక్టర్ రఘునందన్‌రావు

జిల్లాలో 25 లక్షల జనాభా ఉండగా, అందులో 1.38 లక్షల మంది ఎస్టీలు ఉన్నారని కలెక్టర్ ఎం.రఘునందన్‌రావు తెలిపారు. గిరిజనుల కోసం జిల్లాలో 6 ప్రీ మెట్రిక్, 7 పోస్ట్ మెట్రిక్ విద్యాలయాలతోపాటు ఒక ఆశ్రమ పాఠశాల ఉందని చెప్పారు. 2016-17 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఎస్టీలు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం రుచికరమైన భోజనంతోపాటు దుస్తులు, పుస్తకాలను ఉచితంగా అందజేస్తున్నదన్నారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు ఉపకార వేతనాలను మంజూరు చేస్తున్నదని, అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకం ద్వారా విదేశీ విద్యను ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. ఈ పథకం ద్వారా 2014-15 సంవత్సరం నుంచి ఇప్పటివరకు జిల్లాలో 11 మంది ఎస్టీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గుడుంబా విక్రయాలు మానేసిన గిరిజన కుటుంబాలకు పునరావాసం కల్పిస్తున్నామన్నారు. ఇప్పటివరకు స్వయం ఉపాధి ద్వారా ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున మొత్తం 134 మందికి రూ.2.68 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన గిరిజనులకు అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నదని కలెక్టర్ రఘునందన్‌రావు ఎస్టీ కమిషన్ సభ్యురాలికి వివరించారు. సమీక్ష సమావేశంలో డీఆర్వో భవానీ శంకర్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి రమాదేవి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గంగిరెద్దులను స్వేచ్ఛగా ఆడించుకోండి

- వారసత్వంగా వస్తున్న సంస్కృతికి ఆటంకాలుండవు
- సమస్య వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి
- సీపీలు వీవీ శ్రీనివాసరావు, మహేశ్‌భగవత్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సంక్రాంతి పండుగకు హిందూ సంస్కృతిలో భాగంగా గంగిరెద్దులను ఆడించడం వారసత్వంగా వస్తుందని, గంగిరెద్దుల ఆటపై హైదరాబాద్‌లో ఎలాంటి ఆటంకాలు ఉండవని నగర పోలీస్ కమిషనర్ వీవీ శ్రీనివాసరావు వెల్లడించారు. గంగిరెద్దులను ఆడించే వారికి హైదరాబాద్ పోలీసుల తరపున పూర్తి సహాయ సహకారాలుంటాయని తెలిపారు. రహదారులు, చౌరస్తాలపై భిక్షాటన చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ వారి ప్రయాణాలకు ఆటంకాలు కల్గించే వారిని మాత్రమే అదుపులోకి తీసుకొని పునరావస కేంద్రాలకు తరలిస్తున్నామన్నారు. గంగిరెద్దులను ఆడించేవారికి ఎలాంటి అపోహలు వద్దని, గంగిరెద్దుల ఆటపై ఆంక్షలున్నాయనే పుకార్లను నమ్మొద్దని సీపీ స్పష్టం చేశారు. వారసత్వంగా వస్తున్న ఈ ఆటను స్వేచ్ఛగా కొనసాగించుకోవచ్చని పూర్తి భరోసానిచ్చారు. నగరంలో ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే కంట్రోల్ రూం.100, 27852333 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని, సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఇదిలాఉండగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనూ గంగిరెద్దుల ఆటపై ఎలాంటి ఆంక్షలు లేవని, స్వేచ్ఛగా గంగిరెద్దులు ఆగించుకోవచ్చని సీపీ మహేశ్ భగవత్ సూచించారు. ఎక్కడైనా ఇబ్బందులు కలిగితే వాట్సాప్ 9490617111, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.